## మంచిమాట

బాధ కలిగినా, సంతోషం కలిగినా మనల్ని మనం కౌగిలించుకోలేం, మన భుజాలమీదపడి మనం ఏడవనూలేం. ఏ ఫీలింగ్స్‌కి అయినా 'మన' అనేవారు ఉండాలి. అందుకే ఆత్మీయుల్ని ఎప్పుడూ దూరం చేసుకోకూడదు.


# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

TS-11-0036701



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 09 శుక్రవారం, జనవరి 09, 2026 , పేజీలు - 12 వెల : 2/-





పరకామణి కేసులో చట్టప్రకారం

## ముందుకెళ్ళండి

- సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి
- బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు
- ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం

ఉపాధి పథకం రద్దు

# దుర్మార్గ చర్య

● పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ ● అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు ● ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు ● పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం ● కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి 8 : పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

మిగతా2లో...




## అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు

- హైకోర్టు ఇచ్చిన తీర్పు రద్దు

## నిరుద్యోగులపై దమనకాండ దారుణం

- ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం
- జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్,జనవరి 8 : నిరుద్యోగుల న్యాయ మైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యో గులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు.

మిగతా2లో...

జనగణనకు కేంద్ర ప్రభుత్వం

## గ్రీన్ సిగ్నల్

- కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల
- ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు గణన ప్రక్రియ




## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ
- కెసిఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?
- జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి
- మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



కరీంనగర్,జనవరి 8 : కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉంటే.. 299 టీఎంసీలకే ఆయన ఎందుకు అంగీకారం తెలిపారని ప్రశ్నించారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. పోతిరెడ్డి పాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించ లేదన్నారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని మండిపడ్డారు.. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను పూర్తిగా వాడుకోలేదు.

మిగతా2లో...

## పూరి-తిరుపతి రైలు బోగీలో మంటలు

- వెంటనే రైలును ఆపి మంటలను ఆర్పిన సిబ్బంది




## చైనా మాంజాపై పోలీసుల ఉక్కుపాదం

### పెద్ద ఎత్తున నిల్వలు స్వాధీనం



హైదరాబాద్,జనవరి 8 : మనుషులకు, పక్షులకు, పర్యావరణానికి హాని కలిగిస్తున్న చైనా మాంజా పై హైదరాబాద్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్న రూ. 1. 24 కోట్ల విలువైన నిషేధిత చైనా మాంజాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ గురువారం పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునే సమయంలో కొందరు చర్యల వల్ల ప్రాణాలు హరిస్తున్నాయని అన్నారు. చైనా మాంజాపై నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొందరు గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారని, నగరంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలీసులు చేపట్టిన తనిఖీల వల్ల వ్యాపారులు ఆన్‌లైన్ బాట

మిగతా2లో...



## మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

- చీరసారెతో దంపతుల సత్కారం
- యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్
- మేడారం ఆహ్వాన పత్రిక అందచేసిన మంత్రులు

గజ్వేల్,జనవరి 8 : ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా..

మిగతా2లో...

హెచ్‌టి పత్తి విత్తనాలను

## అడ్డుకోండి

● రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి ● టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు ● అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం



హైదరాబాద్,జనవరి 8 : రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకెట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టీ పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్శాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ం పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు

మిగతా2లో...

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

(మొదటి పేజీ తరువాయి)

అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వారి ఉద్యోగ కాంక్షను అసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినాక బోడ మల్లన్న అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు.

రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నా రు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదు. అప్పటికే నిర్మాణంలో ఉన్నవాటికి అభ్యంతరం చెప్పొద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది. ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డికి పేరే లేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారు. దీన్ని గతంలో అడ్డుకోలేదు. కాంగ్రెస్, కేసీఆర్ చేసిన మోసాలు చూస్తే నాకు ఆశ్చర్యం వేసిందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.. ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.ముఖ్యమంత్రి ఇరిగేషన్ విషయంలో అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు మాట్లాడారన్నారు. మేము నదీజలాలపై కొట్లాడినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఫీల్డ్ లో లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ తామే ప్రారంభించామని కాంగ్రెస్ అంటోంది.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పాలమూరు రంగారెడ్డి పేరు ఎందుకు లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇది మరణశాసనం. వాళ్లే జాతీయ హోదా ఇవ్వలేదు అని లొల్లి చేస్తూన్నారన్నారు. రీ ఆర్గనైజ్ యాక్ట్ లో 6 ప్రాజెక్ట్ లు మాత్రమే ఉన్నాయి.. పునర్విభజన చట్టంలో లేని పాలమూరు ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ఎలా ఇస్తారు..? అని నిలదీశారు. కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందన్నారు.. పోతిరెడ్డిపాడు విషయంలో ఆ రెండు పార్టీలు నోరు మెదపలేదు. కేసీఆర్ ప్రకటనలకు పరిమితం అయ్యారని బండి సంజయ్ అన్నారు.. కృష్ణా నది మీ జాగీరా? అణు బాంబు అయితా అన్నాడు కేసీఆర్.. అణుబాంబు కాదు తోక పటాక్ కూడా కాలేదు. ఉమాభారతి సమక్షంలో జరిగిన మీటింగ్ లో 299 టిఎంసిలు కృష్ణా నదిలో వాటా చాలు అన్నారు. దానికి కేసీఆర్ వద్ద సమాచారం లేదు. తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం చేసింది కేసీఆర్? ఈ విషయాన్ని నేనే బయట పెట్టాను.. వెంటనే నేను అన్నది తప్పు అన్నారు కేసీఆర్. ఆంధ్ర వాళ్ళతో కమిట్ అయ్యి.. ఇక్కడ ఉల్టా డైలాగులు కొట్టారు. కాళేశ్వరం అని రూ. లక్ష కోట్లు మింగి కూలేశ్వరం కట్టారు. రెండవ దఫాలో కృష్ణా మీద కన్నేసి.. పాలమూరు రంగారెడ్డి కి సిద్ధమయ్యారు. రూ. 80వేల కోట్ల అంచనాతో మొదలు పెట్టి రూ. 20 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇరవై ఏడువేల కోట్లు పెడితే చుక్క నీరు రాలేదు. లిఫ్టులు రిజర్వాయర్ల కోసం రూ. 80 వేల కోట్లు అని.. ఓ అంచనా లేకుండా రూ. లక్ష 50వేల కోట్లు ఖర్చు అయి ఉంటాయి అన్నారు. కృష్ణా జలాల విషయంలో 2016, 2020 లో రెండుసార్లు అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. మొదటిసారి మిస్టేక్ అనుకుందాం? రెండోసారి మీటింగ్ 2020 లో జరిగింది?.అప్పుడైనా సరిదిద్దుకోవాలి కదా.. ఆ మీటింగ్ లో కూడా 299 టీఎంసీలకే ఒప్పుకున్నారు.. జగన్ ప్రగతి భవన్ కి వచ్చారు.. ఇద్దరూ కలిసిన విషయం ఫార్మలిటీ అన్నారు.. ఆనాడు నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శించారు. వెంటనే బేసిన్లు లేవు భేషజాలు లేవు అన్నారు.

రాయలసీమ ఎత్తిపోతల జరుగుతుంటే ఆపలేదు. రోజా ఇంటికి పోయి రొయ్యల కూర చేపల పులుసు తిని వచ్చారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తా అని చెప్పి.. పెద్దన్న పాత్ర పోషిస్తా అన్నారు. కవిత కూడా ఆ రోజు పట్టుబట్టలు పెట్టారు.
ఆరోజు జరిగిన సమావేశంలో ఏమి జరిగిందో కవిత బయ టపెట్టాలని బండి డిమాండ్ చేశారు. రాయలసీమ ఎత్తిపోతల విషయంలో అన్యాయాన్ని నిరసిస్తూ మేము ఇళ్లపై నల్లజెండాలు ఎగరవేశాం.. అని సంజయ్ వెల్లడించారు.

# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఈ-ఃు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది..?

## • మరోమారు రేవంత్‌పై కెటిఆర్ ధ్వజం



హైదరాబాద్,జనవరి 8 : కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగపల్లి నియోకవర్గానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి వచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామీని కూడా ఈ రేవంత్ సర్కారు నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడి పోయినయని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఇయ్యకుండా నిరుద్యోగులను మోసం చేసిండ్రని ఆరోపించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని కేటీఆర్ చెప్పారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్‌లో, ఇవాళ అశోక్‌నగర్‌లో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని అన్నారు. జాబ్ నోటిఫికేషన్‌లు ఎక్కడ రాహుల్‌గాంధీ అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సెమీఫైనల్ లాంటివని, ఈ ఎన్నికల్లో చాకుల్లాంటి కుర్రోళ్లను అభ్యర్థులుగా నిలబెడుతామని, గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

**అమరావతి,జనవరి 8 :** పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నింది తుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొం ది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికు మార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా ఛార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది

# అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు

**న్యూఢిల్లీ,జనవరి 8 :** ఆంధ్రప్రదేశ్‌లో 2016-2020 మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులపై నమోదైన ఆదాయానికి మించిన ఆస్తుల అవినీతి కేసుల్లో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన 13 ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఏపీ విభజన తర్వాత విజయవాడలోని ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను ప్రత్యేక పోలీస్ స్టేషన్‌గా అధికారికంగా నోట్గి÷ చేయలేదన్న టెక్నికల్ కారణంతో హైకోర్టు ఆ ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన కేసులో హైకోర్టు ఆదేశాన్ని సుప్రీంకోర్టు రద్దు చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై దర్యాప్తు పూర్తి చేసి ఛార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. కేసులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ లూథ్రా, సిద్దార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. ఇలాంటి టెక్నికల్ కారణాలతో దేశవ్యాప్తంగా అనేక అవినీతి కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఈ తీర్పు మైలురాయిగా నిలుస్తుంది.

# జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ,జనవరి 8 :** దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ ప్రక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగా అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన ప్రక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ ప్రక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన ప్రక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతోపాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన ప్రక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

# పూరి-తిరుపతి రైలు బోగీలో మంటలు

**రాజమండ్రి,జనవరి 8 :** పూరి నుంచి తిరుపతి వెళ్లే 17479 నంబర్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో రైలు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయింది. రైలులోని బీ5 బోగీలో నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రయాణికులను సురక్షితంగా బోగీల నుంచి కిందకు దింపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని రైల్వే అధికారులు తెలిపారు. ఘటనకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకుని మంటలు వచ్చిన బోగీని పరిశీలించింది. ఈ ఘటనతో కొంతసేపు రైలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు గంటా 40 నిమిషాల పాటు రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో రైలును అధికారులు నిలిపివేశారు. విస్తృత తనిఖీల తర్వాత రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి తిరుపతికి రైలు బయలుదేరి వెళ్లింది.

# మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# చైనా మాంజాపై పోలీసుల ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

పట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికగా సాగే క్రయవిక్రయాలపై 24 గంటల పాటు ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఎ÷-లాస్టిక్, గాజు పెంకులు, మెటాలిక్ కోటింగ్ ఉండే ఈ మాంజా వల్ల పిల్లలకు విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి సంప్రదాయ నూలు దారాలనే ప్రోత్సహించాలని కోరారు. ఎవరైనా మాంజా విక్రయిస్తే 'డయల్ 100' లేదా వాట్సాప్ నెంబర్ 94906 16555 కి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నగరవ్యాప్తంగా అన్ని జోన్లలో నిర్వహించిన దాడులలో ఇప్పటివరకు మొత్తం 103 కేసులు నమోదు కాగా, 143 మంది నిందితులను అరెస్టు చేశామని

## జిల్లా ఆధ్వర్యంలో సిఎం కప్ టార్చ్ ర్యాలి

– క్రీడల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా ఎమ్మెల్యే కూనంనేని




చర్చ, కొత్తగూడెం:రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజి) మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2వ ఎడిషన్ సీయం కప్ టోర్నమెంట్ లోభాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో సీయం కప్ టార్చ్ ర్యాలి ని పోస్ట్ ఆఫీస్ సెంటర్, కొత్తగూడెం నుండి రైల్వే స్టేషన్ వరకు నిర్వహించడం జరిగింది. టార్చ్ ర్యాలి కు ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు క్రీడల అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాను అని చెప్పడం జరిగింది. గ్రామా, మండల, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో యువతీ, యువకులకు (44) క్రీడాంశాలలో పోటీలు నిర్వహించటం జరుగుతుంది. తెలంగాణాలోని క్రీడాకారులు ఒలింపిక్ స్థాయిలో పతకాలు గెలుపొందాలనే ఉద్దేశంతోనే సీయం కప్ పెట్టడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో డీవైఎస్ఓ ఎం.పరందామా రెడ్డి, క్రీడాసంఘాల ప్రతినిధులు యుగెందర్ రెడ్డి, మహిదర్, వెంకటేశ్వర్ రావు, రమేష్, ఖాసిమాహుస్సేన్, స్వాతిముత్యం, బాబి, జాన్సన్, శ్రీదర్, మొగిలి, రఘు, కోచ్ లు, డానియల్, కళ్యాణ్, మల్లికార్జున్, నాగేందర్, ఆఫీస్ సిబ్బంది తిరుమల్ రావు, లక్ష్మయ్య, క్రీడాకారులు, యువకులు, తదితరులు ఈ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేసారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే గంగుల పర్యటన





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. కరీంనగర్ నగరంలోని ఆరేపల్లిలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు. ఆరేపల్లి శివారులోని స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానంతరం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మేదరి సంఘం అధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పటేల్ ఫోరం అధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ లీగ్ కు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆలయ చైర్మన్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులతో సమీక్షించారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానా, క్యూ లైన్లు, బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆలయ పరిసరాల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలని, ఆహారవ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ తదితర విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని, క్యూలైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. స్టేజి, లైటింగ్, సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈవో సుధాకర్, ఆలయ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం మనందరి భాధ్యత

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- బిజాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ఉ 2026" బైక్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



చర్చ, జగిత్యాల: అనుకోని రీతిలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎన్నో కుటుంబాలు నష్ట పోతున్నాయని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కోరారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ఉ 2026 బైక్ ర్యాలీని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదన్నారు. వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. రోడ్ సేఫ్టీ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి కొత్త బస్టాండ్ వరకు కొనసాగగా "హెల్మెట్ ధరించండి ఉ ప్రాణాలు కాపాడుకోండి" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ)బి.ఎస్. లత, జిల్లా అధికారులు, రవాణా శాఖ, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు, ప్రజలు, తదితరులున్నారు.

## ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

- ప్రత్యేక సిలబస్, నాణ్యమైన విద్య
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి









చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- విద్యాశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులను చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రీప్రైమరీ చిన్నారులకు యూనిఫామ్, పుస్తకాలు, స్టేషనరీ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 33 ప్రభుత్వ పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించామని తెలిపారు. నైపుణ్యం గల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనను అందిస్తారన్నారు. ప్రత్యేక సిలబస్ ద్వారా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత, నాణ్యమైన విద్య అందుతోందని యూనిఫాం, పుస్తకాలు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రీప్రైమరీ చిన్నారులకు ఉచితంగా షూ అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రీప్రైమరీ స్కూళ్లలో పిల్లల నమోదు, హాజరు పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు.అనంతరం పర్లపెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. మూడవ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. రోజు చదవడం, రాయడం తప్పనిసరిగా అలవర్చుకోవాలని, ఉపాధ్యాయులు పాఠాన్ని చెప్పడమే కాకుండా విషయాన్ని అర్థం చేయించడం ముఖ్యమని తెలిపారు. బుధవారం బోధనను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశో క్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సూరం స్వప్న, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, హెచ్ ఎం మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా కామేష్ నియామకం



చర్చ, కొత్తగూడెం లీగల్ సెల్:కొత్తగూడెం ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన న్యాయవాది యెర్రా కామేష్ ను ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జే.శాంసన్ నియమించారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక, ఆర్థిక సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాకుండా, న్యాయవాదులకు 365 రోజులు ఉచితంగా ఆన్లైన్ లో జూనియర్ సివిల్ జడ్జి,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు శిక్షణ అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పి.ఏ నిలుస్తుందని, మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆదర్శంగా చేసుకొని సమానత్వం, సమన్యాయం, సామాజిక సాధికారత కోసం పాటు పడతామని, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ను జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా పూలే అంబేద్కర్ ఆలోచనా విధానం, వారి భావజాలం పట్ల అవగాహన కల్పిస్తామని, మరియు చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.ఐ.ఎల్.పి.ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా నియమితులైన యెర్రా కామేష్ ను న్యాయవాదులు జే.గోపికృష్ణ, భానుప్రియసాదిక్ పాషా, అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్ కుమార్, సమంత్ తదితరులు అభినందించారు.

## నంద తండా పల్లె దవాఖాన పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం

– సర్పంచ్‌ను సన్మానించిన డాక్టర్ వెంకటేష్
– పల్లె దవాఖానను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని అధికారులతో చర్చలు జరిపిన సర్పంచ్






చర్చ, చుంచుపల్లి:చుంచుపల్లి మండలం, నంద తండా పల్లె దవాఖాన పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపర్చే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ బలరాం, గ్రామ సెక్రెటరీ భూమిక, పల్లె దవాఖాన డాక్టర్ వెంకటేష్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి చెత్తను శుభ్రం చేశారు. దవాఖాన చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమం అనంతరం గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతకు నిరంతరం కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా పల్లె దవాఖాన డాక్టర్ వెంకటేష్ గ్రామ సర్పంచ్ బలరాంను శాలువాతో సన్మానించారు. గ్రామంలో ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రత ఎంతో కీలకమని, ప్రజల సహకారంతోనే శుభ్రమైన గ్రామాన్ని నిర్మించవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.గ్రామ సెక్రెటరీ భూమిక మాట్లాడుతూ, ఇలాంటి శుభ్రత కార్యక్రమాలను తరచుగా నిర్వహించి గ్రామ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొని సహకారం అందించారు.
సర్పంచ్ బలరాం మాట్లాడుతూ, అనారోగ్యంతో ఉన్నవారికి ప్రతిక్షణం చాలా విలువైనది, ప్రాథమిక చికిత్స అత్యవసరం, అందుకే ప్రభుత్వం పంచాయతీలకు పల్లె దావఖానా లను తీసుకువచ్చింది. పెరుగుతున్న అనారోగ్యాల దృష్ట్యా ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులో ఉండే అవశ్యకత ఎక్కువగా ఉంది. నంద తండా పంచాయతీకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తీసుకురావాలి లేదా పల్లె దవాఖానాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేసేల కార్యాచరణ చేయాలనీ సెక్రటరీ భూమిక, డాక్టర్ వెంకటేష్ లతో చర్చలు జరిపామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి వస్తే ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు ఏఎన్ఎం నర్సులు, రక్త పరిక్ష కేంద్రం, వాక్సిన్ లు, మందులు, 1 అంబులెన్స్, నాలుగు పడకలు మరియు సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. పంచాయతీ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తప్పక తీసుకువస్తానని హామీ ఇచ్చారు.

# గ్రామీణ మహిళల రక్షణకు జెండర్ రిసోర్స్ సెంటర్లు కీలకం

**– జి.ఆర్.సి.లపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం లోఉ డి.ఆర్.డి.ఓ. విద్యాచందన**





చర్య, భద్రాద్రి కొత్తగూడెం:గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు గృహహింస, లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజికఉఆర్థిక సమస్యలకు గురైనప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలియక మౌనంగా భరించే పరిస్థితులను మార్చేందుకు జెండర్ రిసోర్స్ సెంటర్లు (జి.ఆర్.సి.) కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డి.ఆర్.డి.ఓ.) విద్యాచందన తెలిపారు. జి.ఆర్.సి.ల అమలుపై అవగాహన కల్పించేందుకు గురువారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, ఏపియంలు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను సెర్ఫ్ జెండర్ అడ్వైజర్, ట్రైనర్ జమున నిర్వహించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొలి దశలో భద్రాచలం, మణుగూరు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి మండలాలకు జెండర్ రిసోర్స్ సెంటర్లు మంజూరయ్యాయని డి.ఆర్.డి.ఓ. తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా మహిళలపై జరుగుతున్న హింసకు అడ్డుకట్ట వేయడంతో పాటు, కుటుంబ వేధింపులు, సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మహిళా హక్కులు, సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించడం, మానసిక ఒత్తిడికి గురైన బాధితులకు నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ సేవలు అందించడం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ. విద్యాచందన మాట్లాడుతూ, గ్రామ, మండల సమాఖ్య సంఘాల్లోని సభ్యులతో సామాజిక కార్యాచరణ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ముగ్గురు, మండల స్థాయిలో ఐదుగురు చొప్పున సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు. ఈ కమిటీ సభ్యులకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు.జెండర్ రిసోర్స్ సెంటర్లలో ప్రతిరోజూ మహిళల సమస్యలను విని పరిష్కార మార్గాలు సూచిస్తారని, ప్రతి గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జీఆర్‌సీ కేంద్రాల్లో కమిటీ సభ్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిధంగా జీఆర్‌సీ కేంద్రాల వద్ద ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్వాక్రా మహిళలు లింగ వివక్ష, లైంగిక వేధింపులు, సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్న సందర్భాల్లో ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సామాజిక కార్యాచరణ కమిటీ సభ్యులు మహిళల సమస్యలను సానుభూతితో విని అవసరమైన సూచనలు, సలహాలు అందించడంతో పాటు, అర్హులైన మహిళలకు ప్రభుత్వ పథకాలు అందేలా చురుకైన పాత్ర పోషిస్తారని ఆమె స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ డి.పి.ఓ. బి. అనూష , జెండర్ ట్రైనర్ జమున , సెర్ఫ్ జెండర్ డి.పి.యం. లింగయ్య గౌడ్ , డిస్ట్రిక్ట్ మిషన్ కోఉఆర్డినేటర్ రూప , మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు, సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు, ఏపియంలు మరియు డి.ఆర్.డి.ఏ. హెచ్.డి. విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చర్య, భద్రాద్రి కొత్తగూడెం:టెట్ఉ2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

ఈ పరీక్ష కేంద్రంలో సెషన్ఉ×కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్ఉ××కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు.రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్ష నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

# క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో 60 మంది విద్యార్థులు ఎంపిక






చర్య, సుజాతనగర్:సుజాత నగర్ మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు గ్రాండ్ గురు కంపెనీ వారు నిర్వహించినటువంటి జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కళాశాల చైర్మన్ దోనపాటి వెంకటేశ్వ రరావు,సెక్రటరీ అండ్ కరెస్పాండ్ చావా లక్ష్మనారాయణ , హెచ్ఆర్ లు అర్పితా, బ్యాల రత్నకుమారి లతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని దానిలో భాగంగానే జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. జాబ్ మేళా నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంత యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఎంపికైన వారికి మూడు నెలలు ప్రొబేషన్ పిరియడ్ ఉంటుందని అనంతరం ఆరు లక్షల ప్యాకేజ్ ఉంటుందని తెలిపారు. జాబ్ మేళాలో 250 మంది విద్యార్థులు పాల్గొనగా గ్రూప్ డిస్కషన్ ,ఇంటర్వ్యూ, టెక్నికల్ స్కిల్స్ ఆధారంగా 60 మందిని విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. తమ కళాశాల నందు రానున్న రోజుల్లో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య, బాబురావు, లక్పతి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,హెచ్ ఓ డి లు మునీర్, వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, రవికిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం




చర్య:– హుస్నాబాద్:దంత సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ అరవింద్ కుమార్మోడల్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారుదంత సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని సిద్దిపేట తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ అరవింద్ కుమార్ విద్యార్థులకు సూచించారు గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో సిద్దిపేట తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 500 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి తగు సూచనలు, సలహాలు ఇవ్వారువలువురు విద్యార్థుల దంతాలు పుచ్చిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించి తగు చికిత్స తోపాటు అవసరమైన మందులు పంపిణీ చేశారుఅనంతరం డాక్టర్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు రెండుసార్లు మీ దంతాలను బ్రష్ చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు

తీపి, చల్లటి పదార్థాలు, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలన్నారు దంతాల సమస్య ఉన్న లేకున్నా ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు దంత సమస్యలపై ముందుగానే తెలుసుకొని క్రమం తప్పకుండా పరీక్షలు చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, డాక్టర్ స్పందన రాణి, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ దీప్తి, వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాగంటి కి నివాళులర్పించిన మాజీ ఎంపీ, ఎమ్మెల్యే నామా, సండ్ర



చర్య, సత్తుపల్లి:బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీను అనారోగ్యంతో గురువారం మరణించారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య లు మండల పరిధిలోని రామనగరం గ్రామంలోని యాగంటి నివాసానికి చేరుకుని అయన భౌతికకాయానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. యాగంటి శ్రీను అకస్మిక మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని, అవసరమైన సమయంలో అన్ని విధాలుగా సహకారం అందిస్తామనే భరోసా ఇచ్చారు. ఎంపీ వద్దిరాజు ప్రగాఢ సానుభూతి.టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీను మృతి పట్ల రాజ్యసభ సభ్యులు ముదిరాజ్ రవిచంద్ర విచారం వ్యక్తం చేశారు. అయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ మాజి చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి,

వనమా వాసు, కూసంపూడి రామారావు, షేక్ రఫీ, చంద్ పాషా, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మున్నూరు కాపు సంఘం నాయకులు తోట గణేష్, సుంకర వాసు, మాధురి మధు యాస రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీని ఎన్నుకున్న ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు



చర్య:– హుస్నాబాద్: పట్టణంలో : టీ జి ఎస్ ఆర్ టీ సి హుస్నాబాద్ డిపో పరిధి విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీని గురువారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికున్నారుఈసంఘానికి గౌరవ అధ్యక్షులుగా యంబబశ్రీశ్రీ ప్రభాకర్ రెడ్డి ,చైర్మన్ పూదరి శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షులు బత్తిని సాయిలు గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎం. రాములు, కోశాధికారి ముప్పిడి రాజిరెడ్డి,ఉపాధ్యక్షులు కే. సదానందం,ప్రచార కార్యదర్శి పంతం రాజేశం,సంఘ సలహాదారులుగా బూర్ల ప్రభాకర్, మార్కండేయ్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈకార్యక్రమం లో విశ్రాంత ఉద్యోగులు కే. కనుకయ్య,వి. అంజనేయులు, వి జె రెడ్డి, ఏ.పాపయ్య,

వి. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యం

- సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి..



చర్య, సత్తుపల్లి:విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా సేవలందించడమే విద్యుత్ శాఖ లక్ష్యమని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 33/11 కె.వి సబ్ స్టేషన్ లో విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో డి ఈ ఈ రాములు పర్యవేక్షణలో వినియోగదారుల సదస్సు నిర్వహించారు. సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. కేబుల్ డ్యామేజులు, కరెంటు పోల్స్ నుంచి గృహ సముదాయాలకు విద్యుత్ సరఫరా వైర్ మార్పులు, సర్వీస్ వైర్ షిఫ్టింగులు, కరెంటు పోల్స్ నుంచి ఇంటి విద్యుత్ కనెక్షన్ మధ్య దూరం ఉండటం వలన వేలాడుతున్న వైర్లు గురించి, అప్ అండ్ డౌన్ వోల్టేజ్ లు తదితర ప్రొబ్లమ్స్ పై విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అన్ని పరిష్కరిస్తా మన్నారు. లాంగ్ లెన్త్ వైర్ల సంరక్షణకు ప్రభుత్వానికి నగదు కట్టాలని, తద్వారా పరిష్కారం అవుతాయని తెలిపారు. వినియో గదారుల నుంచి70 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్క రిసా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఈ లు శరత్, హనుమంతరావు, అనిల్ ,అంకారావు తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్ట్, ముగ్గుల పోటీలు





చర్య:– హుస్నాబాద్:విద్యార్థులను అభినం దించిన సర్పంచ్ బంక లక్ష్మి చందు

హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫేస్ట్ మరియు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంక లక్ష్మి చందు పాల్గొని విద్యార్థిని విద్యార్థులు వేసిన ముగ్గులను, వారి ఇంటి నుండి తీసుకువచ్చిన వివిధ రకాల వంటలను పరిశీలించి అభినంది ంచారుఅనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారుఅమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దొంతర వేణు జ్యోతి విద్యార్థులందరికీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు ఐడెంటి కార్డ్స్ అందజేశారుఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేందర్ పాఠశాల హెచ్ఎం గాంధీ , ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి , జనగామ లక్ష్మణరావు , అన్నపూర్ణ, రాధిక, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బంజారా భవన్ పూర్తి చేయడం నా బాధ్యత



చర్య:– హుస్నాబాద్:హుస్నాబాద్ బంజారా భవన్ కు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన కేంద్రమంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులుబండి సంజయ్ కుమార్

మూడు కోట్ల రూపాయలు అడిగిన హుస్నాబాద్ గిరిజన సంఘ నాయకులు హుస్నాబాద్ బంజారా భవన్ పూర్తిచేయడం నా బాధ్యతకరీంనగర్ లో తన నివాసంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో హుస్నాబాద్ గిరిజన సంఘాల నాయకులు కలిశారుహుస్నాబాద్ లో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ కు 3 కోట్ల నిధులు కేటాయించి నిర్మాణం మధ్యలో ఉన్న బంజారా భవన్ నిర్మాణాన్ని పూర్తి చేయించాలని వినతిపత్రం అందజేయడం జరిగిందిఈ సందర్భంగా మాలోత్ బిల్ నాయక్ మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ కేంద్ర సహాయ హెూం శాఖ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని కలిసి గత ప్రభుత్వం ఒక కోటి రూపాయలు బిల్డింగ్ వరకు వచ్చింది ఈ మధ్యకాలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. మిగతా పనులు కోసం మూడు కోట్ల రూపాయలు మరింత కావాలి అడిగారు అనంగనేప్రత్యేక కేంద్రం ప్రభుత్వ నిధులు నుండి కేటాయిస్తానని హామీ ఇచ్చారుబంజారా భవన్ పూర్తయితే పెళ్లిళ్లకు ఏదైనా ఫంక్షన్లకు పేద ప్రజలకు అన్నిటికీ అందుబాటులో ఉంటుంది అన్నారు గిరిజన సంఘాలుకు స్వాగతం పలికికారు నేతలు ధన్యవాదాలు తెలిపారు ఎల్లవేళలా సహకారం ఉంటుంది అని గిరిజన సంఘ నాయకులతో అన్నారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, అర్జున్ నాయక్, రామ్ దాస్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, , గుగులోతు తిరుపతి నాయక్ , రాజు నాయక్, మోహన్ నాయక్, సుధాకర్ నాయక్, రవి నాయక్, లక్పతి నాయక్, సంతోష్ చావన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు





చర్చ:- హుస్నాబాద్:ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో గురువారం నాడు సంక్రాంతి పర్వదిన ముందస్తు వేడుకలో భాగంగా విద్యార్థినిలు వివిధ రకాలైన ముత్యాల ముగ్గులతో కళాశాలను శోభాయ మానంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ ముగ్గుల మన సంప్రదాయానికి ప్రతీక లని తెలుపుతూ అవి సృజనాత్మకతను ప్రతిబింబిస్తాయని వివరించారు. విద్యార్థినిలు పలు రకాల రంగులను ఉపయోగిస్తూ, సంక్రాంతి శోభను తెలిపే విధంగా గీసిన రంగవల్లులు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫీ ఫాతిమా, సుధా మాధురి, లక్ష్మి, రాజ్యలక్ష్మి జడ్జిలుగా వ్యవహరించి ప్రతిభాపాట వలన చూపిన విద్యార్థులను ఎంపిక చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్ కుమార్, కుమారస్వామి, చంద్రమౌళి, నైనా దేవి, బాలరాజు, అనిత మరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఫార్మసీ మరియు నర్సింగ్ అధికారులతో సమీక్ష డాక్టర్ తుకారం రాథోడ్



చర్చ,పాల్వంచ: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి వి డాక్టర్ తుకారాం రాథోడ్ గురువారం జిల్లా ఫార్మసీ అధికారులు మరియు నర్సింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఫార్మసీ అధికారులకు ఈ ఔషధీ పోర్టల్ నందు కావాల్సిన మందుల ఇండెంట్ ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకోవాలని,



కాలం చెల్లిన మందుల వివరాలు రిజిస్టర్ పెట్టుకోవాలని అని, కాలం చెల్లుతున్న మందులను గుర్తించి త్వరగా ఖర్చు చెయ్యాలని మరియు అన్ని ఆరోగ్య కేంద్రాలయందు మందుల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. నర్సింగ్ అధికారుల సమీక్ష నందు ఓపీ మరియు ఇన్ పేషెంట్ రోగులతో ప్రేమతో మాట్లాడుతూ చికిత్స అందించాలని, జీరో డోస్ ఇమ్యూనైజేషన్ అప్పుడే పుట్టిన పిల్లలకు ఖచ్చితంగా అందించాలని, యూపీహెచ్ సి రామవరం నందు నర్సింగ్ అధికారి శంకరమ్మ అందిస్తున్న సేవలను కొనియాడుతూ, అలాగే అందరు పని చెయ్యాలని మరియు దవాఖనలో ప్రసూతిల సంఖ్యను పెంచాలని, ఆదేశాలు ఇచ్చారు. తదుపరి జిల్లా వాక్సిన్ స్టోర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి తెలియజేస్తూ అన్ని ఆరోగ్య కేంద్రాలందు వాక్సిన్ కొరత లేకుండా చూడాలి అని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం నందు డాక్టర్ తేజస్వి పిఓ సిహెచ్ఐ, నాగభూషణం సిహెచ్ఓ, మోహన్ డీపీఎంఓ ఫార్మసీ మరియు నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు.

## స్థానికంగా ఉండని వారిని ఓటర్ జాబితా నుండి తొలగించండి

- తాహసీల్దార్ సుమన్

చర్చ ,రామగిరి: స్థానికంగా నివాసం ఉండని వారిని ఓటర్ జాబితా నుండి తొలగించాలని తాహసీల్దార్ పర్సంది సుమన్ సూచించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితా-కేంద్ర ఎలక్షన్ కమిషన్ నిబంధనలను సరిగ్గా నిర్వహిస్తున్నారా! లేదా! అని పరిశీలించారు. ఆయా గ్రామాలలో ఓటర్ లిస్టు లో డబుల్ పేర్లు ఉన్న మృతి చెందిన, స్థానికంగా ఉండకపోయినా వారి పేర్లు తొలగించాలన్నారు. 2002 లో ఓటర్ లిస్టులో పేరు ఉండి, ప్రస్తుతము 2025 లో పేర్లు ఎలా ఉన్నాయో పరిశీలించాలని ఆయన కోరారు. బీ.ఎల్.ఓ లు ఓటర్ లిస్టును క్షణంగా పరిశీలించాలని సూచించారు.
ఈయన వెంట డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

## ఉద్యోగంలో నిర్లక్ష్యం రికార్డు అసిస్టెంట్ సస్పెండ్

చర్చ ,పెద్దపల్లి:విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పి లక్ష్మణ్ పూర్తి నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, సమయ పాలన పాటించకపోవడం వంటివి గమనించి అనేక సార్లు మెమోలు, షోకాస్ నోటీసుల ద్వారా హెచ్చరించినప్పటికీ
ఎటువంటి మార్పు చెందకుండా అదే నిర్లక్ష్య ధోరణితో ఉన్నందున రికార్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన గరికపాడు సర్పంచ్



చర్చ: వైరా :ఖమ్మం జిల్లా వైరా మండలం గరికపాడు గ్రామపంచాయతీ లో గ్రామ సర్పంచ్ లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్ రెడ్డి,సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఆధ్వర్యంలో గరికపాడు గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు

# 69వ అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలు

- రెండో రోజు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లు







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:తెలంగాణ రాష్ట్రంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ (ఎ+బీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ పోటీల్లో భాగంగా గురువారం జరిగిన రెండో రోజు మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు అత్యంత పోటీతత్వంతో తలపడుతూ విజయం కోసం హోరాహోరీగా పోరాడాయి.ఉదయం సెషన్‌లో మధ్యప్రదేశ్ 50-40తో పంజాబ్‌పై, విద్యాభారతి 55-40తో కేవీఎస్‌పై, ఒడిశా 52-43తో చండీగఢ్‌పై గెలుపు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ 70-43తో త్రిపురపై ఘన విజయం సాధించగా, పుదుచ్చేరి 60-46 తో సీబీఎస్‌ఈను మట్టికరిపించింది. తెలంగాణ జట్టు 46-40తో తమిళనాడుపై విజయం సాధించగా, కర్ణాటక 40-35తో ఢిల్లీని, మహారాష్ట్ర 41-34తో హిమాచల్ ప్రదేశ్‌ను ఓడించాయి. రాజస్థాన్ జట్టు 34-22 తేడాతో ఉత్తరాఖండ్‌పై గెలుపొందింది.మధ్యాహ్నం సెషన్‌లో హర్యానా 71-25తో కేవీఎస్‌పై ఆధిపత్యం చూపింది. మధ్యప్రదేశ్ 52-35తో ఎన్వీఎస్‌ను, మణిపూర్ 49-34తో జార?ండ్‌ను, సీబీఎస్‌ఈ 39-35తో పశ్చిమ బెంగాల్‌ను ఓడించాయి. గుజరాత్ 38-32తో జమ్మూ ఓ కాశ్మీర్‌పై, కేరళ 39-35తో సీబీఎస్‌ఈ వెల్ఫేర్‌పై గెలుపొందాయి. ఉత్తరప్రదేశ్ 34-32తో ఛత్తీస్‌గఢ్‌పై విజయం సాధించగా, విద్యాభారతి 49-38తో అస్సాం, పంజాబ్ 59-34తో ఎన్వీఎస్‌పై ఘన విజయాలు సాధించాయి. రెండో రోజు మ్యాచ్‌లలో ఆటగాళ్లు ప్రదర్శించిన శక్తి, నైపుణ్యం, వ్యూహాత్మక ఆటతీరు ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. నిర్వాహకులు తెలిపారు, రాబోయే రోజుల్లో పోటీలు మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నాయి.

# లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు



చర్చ ,రామగిరి:రామగుండం ఏరియా 3 , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు, వెంకటలక్ష్మి నాగేశ్వర రావు అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ఆపరేషన్స్ సతీమణి శ్రీమతి మాలతి - ఎల్.వి. సూర్య నారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, సతీమణి శ్రీమతి విజయ లక్ష్మి - వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఇ ఓ యం సతీమణి శ్రీమతి పద్మ - తిరుమల రావు, హాజరయ్యారు. వేడుకలలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి, సాంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం వేడుకలలో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన శ్రీరాముని నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా రామాయణం ఘట్టం, అష్ట లక్ష్మి లు, ఆదివరాహ స్వామి, లక్ష్మనరసింహ స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు, ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాలలో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి.పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు.ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా మాజీ జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు లు హాజరై బొమ్మల కొలువు ను వీక్షించారు.వారు మాట్లాడుతూ మన సాంస్కృతి సాంప్రదాయ లను ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం చాలా బాగుందని అందరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2, భూపాలపల్లి, ఏరియాల సేవా, లేడీస్ అధ్యక్షురాల్లు అనిత లలిత్ కుమార్, వనజా వెంక టయ్య, సునీత రాజేశ్వర్ రెడ్డి, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు హరిత, లావణ్య, నిఖిత , కోమలి, శైలజ, లక్ష్మి, లతో పాటు లేడి స్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రామవరం ఆణిముత్యాలు అభ్యుదయ కవులకు ఆత్మీయ సన్మానం









చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఈనెల 3, 4, 5వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రపంచ మూడవ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో భాగంగా కవి సమ్మేళనంలో పాల్గొని తమ కవిత్వ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందిన రామవరం అభ్యుదయ కవులు తూముల శ్రీనివాస్, సయ్యద్ అబ్దుల్ నజీర్, మహమ్మద్ ముస్తఫాలకు స్థానికంగా ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీజీకేఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, రామవరం ప్రముఖులు ఆకునూరి కనకరాజు, తెలంగాణ ఉద్యమ నేత, కార్మిక నాయకులు ఎస్.కె. గౌస్, అభ్యుదయ సీనియర్ కవి మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ చేత ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు ఆకునూరి సుప్రియ, తెలంగాణ ఉద్యమ నేత, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ తొగరు రాజశేఖర్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు దేవదానం, గుడ్ సింగరేణి మాజీ కార్మికుడు గుర్రం శేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త జాకీర్‌లు, మోహన్ పాల్గొని కవులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అభ్యుదయ కవి తూముల శ్రీనివాస్-రత్నకుమారి దంపతులకు, కవి మహమ్మద్ ముస్తఫా-పర్వీన్ ముస్తఫా దంపతులకు, కవి సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు గణనీయమైన సన్మానం అందజేశారు. అనంతరం ఆకునూరి కనకరాజు మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభల్లో రామవరం నుంచి ముగ్గురు కవులు పాల్గొని ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వేదికల్లో పాల్గొని మరింత కీర్తి గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ పాత్రికేయులు దశరథ్ రజువా, నేచర్ క్యూర్ డాక్టర్ సుగుణ రావు, ప్రముఖ కవి, తెలంగాణ ఉద్యమ నేత, ఉపాధ్యాయులు, ప్రకృతి హరిత దీక్ష చీఫ్ అడ్వైజర్ లయన్ షేక్ దస్తగిరి, ఆకునూరి లక్ష?మదేవి, ఆకునూరి విశ్వనాథ్, గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డర్ మాటూరి మహావిష్ణు మూర్తి తదితరులు పాల్గొన్నారు.ఉ మొక్కలు అందించిన ప్రకృతి హరితదీక్షకులు ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకుల ఆధ్వర్యంలో ఆకునూరి కనకరాజు మనవడు, ముచ్చ యశ్విన్, ముస్తఫా పర్వీన్‌ల మనుమడు అఫాన్ జైది, దశరథ్ రజువా, ఝాన్సీ దంపతుల కుమార్తె నైనిక రజువా, జాకీర్ హుస్సేన్ మనుమడు ఎండి.ఉబైర్‌లు సన్మాన గ్రహీతలకు పచ్చని మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెట్ల సంరక్షణపై వినూత్న ప్రచారాన్ని చేపట్టారు.

## వైయస్సార్ కాంగ్రెస్ సంస్థ గత నిర్మాణ విస్తృత సమావేశం

- మేమున్నాం వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలకు మునుముందు మంచి గుర్తింపు స్థాయి ఉంటుందని జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు అన్నారు..





చర్చ : ప్రతినిధి కుక్కునూరు :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థ గత విస్తృత సమావేశంలో భాగంగా పోలవరం నియోజకవర్గం కన్వీనర్ తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో కుకునూరు మండల కేంద్రంలో చర్చి హాస్టల్ ఆవరణములో వైయస్సార్ కాంగ్రెస్ సంస్థ గతం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు, కుకునూరు, వేలేరుపాడు మండలంలోని మారుమూల గ్రామాల్లో ఉన్న కార్యకర్తలకు సైతం మేమున్నామంటూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ముందు వరుసలో ఉండి , అధికారం లేనప్పుడు వెనుక ఉండే వారికి కాకుండా నిజంగా పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు,నాయకులకు ఐడి కార్డులను మంజూరు ప్రక్రియ చేయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. నిజమైన కార్యకర్తల ఐడీ కార్డులను చూస్తే ఇతర పార్టీలకు వణుకు పుట్టాలన్నారు. పార్టీలోనే కాకుండా గ్రామాల్లో సైతం సమస్యలు ఉన్నాయని, పలు సమస్యలు పరిష్కారం కోసం ప్రతి వైసీపీ కార్యకర్త ,నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2029లో జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో దేశంలోనే అందరూ అబ్బుర పోయే విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ అధికారాన్ని చేపట్టనుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ సమావేశాలు ఎమ్మెల్సీ వంకా రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంట్ ఇన్చార్జి నాయకులు జెట్టి గురునాథరావు, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ కారుమూరు సునీల్ కుమార్ యాదవ్, పోలవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు,కుక్కునూరు మండలపార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్, వైస్ ఎంపీపీ రామచంద్రం,సర్పంచ్ రావు మీనా పాల్గొన్నారు.

## ఏటూరునాగారం పాఠశాలలో మాక్ పార్లమెంట్



చర్చ ములుగు జిల్లా బ్యూరో జనవరి 8 ఏటూర్ నాగారం : ఎటూర్ నాగారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఏటూరునాగారం పాఠశాలలో గురువారం విద్యార్థుల చేత ఉపాధ్యాయులు "మాక్ పార్లమెంటు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు బానోత్ సూర్య, రమణ సార్ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో 9వ తరగతి విద్యార్థిని వర్షిణి స్పీకర్ గా, కశ్యప్ సాయి ప్రధాన మంత్రి పాత్రలో, ముస్కాన్ రాష్ట్రపతి పాత్రలో చక్కటి ప్రదర్శనతో మిగతా విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులుగా వ్యవహరించిన విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు, అధికార పక్ష సభ్యులు చేసిన సమాధానాలు నిజమైన పార్లమెంట్ ఎలా నడుస్తుందో విద్యార్థులు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం సాంబాశివరావు మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ కార్యక్రమం ఉదేశ్యం, విద్యార్థులకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించడం, పార్లమెంట్ అంటే ఏమిటి, పార్లమెంట్ లోని సభ్యులు, వివిధ మంత్రుల ఏవిధంగా చట్టాలు చేస్తారో విద్యార్థులకు తెలియజేయ్యడానికి అన్నారు.

ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వెంకటేశ్వర్లు,రవళిక, రమాదేవి,మాధవి, రజని,శశి, రజిని ఉపాధ్యాయులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాజన్న, శ్రవణ్, సుమన్, మల్లయ్య, సులోచన,పల్లె నాగరాజు, జయశ్రీ, రజిత, పాల్గొన్నారు.

## విద్యార్థులలో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి సారించాలి

- జనవరి 31, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 23 కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్
- విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



చర్చ ,పెద్దపల్లి:పిల్లలో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యా నాణ్యత పెంపొందించేందుకు మండల విద్యాశాఖ అధికారి, హెడ్ మాస్టర్, విద్యా శాఖ జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించే తనిఖీలు, తీసుకునే రివ్యూ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.పాఠశాలల తనిఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా సమోదు చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపేట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు.ప్రాథమిక విద్య మిడ్ లైన్ చెకింగ్ లో పెద్దపల్లి జిల్లా ప్రస్తుతం 17వ స్థానంలో ఉందని, తెలుగు రాయడం, చదవడం లో విద్యార్థులు చాలా వెనుకబడి ఉన్నారని, క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా అధికారులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలని అన్నారు.

జనవరి 31, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 23 నాడు 3 సార్లు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్ నిర్వహించాలని, ప్రతి పరీక్షకు విద్యార్థులలో ఇంప్రూవ్మెంట్ ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బట్టీ పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. పాఠశాలల తనిఖీకి సమయంలో అధికారులు ప్రతి తరగతి గదిలో కనీసం 3 విద్యార్థుల ప్రమాణాలను ర్యాండం గా చెక్ చేయాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు . ప్రతి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి కంటే ముందు 10వ తరగతి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిర్వహించాలని అన్నారు.

పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్ధతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల క్లాసెస్ ను రెగ్యులర్ గా హెడ్ మాస్టర్ లు వినాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ పిల్లలకు లైబ్రరీ పీరియడ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు.

పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు ఎఫ్.ఆర్.ఎస్ నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యూ.ఐ.డీ.సీ లో నమోదు చేయాలని అన్నారు. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన 16 పాఠశాలలకు సంబంధించి 88 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం ఈ నిధులను హెడ్ మాస్టర్ లు జనవరి 26 నాటికి వినియోగించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పీఎం. షేక్ ,మల్లేశం ,జిసిడిఓ కవిత,మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ వాకౌట్




చర్చ, కొత్తగూడెం:కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్ వాకౌట్ చేసిన ఘటన స్థానికంగా చర్చకు దారి తీసింది.

గత మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో పాత కొత్తగూడెం మున్సిపాలిటీలో 36 వార్డులు ఉండగా, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన ఏకైక కౌన్సిలర్‌గా తంగెళ్ల లక్ష్మణ్ నిలిచారు. అయితే ప్రస్తుతం డివిజన్ వారీగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు సంబంధిత స్థానిక కౌన్సిలర్‌కు సమాచారం ఇవ్వకుండానే సమావేశాలు నిర్వహించడంపై ప్రజల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.తంగెళ్ల లక్ష్మణ్ 1983 సంవత్సరంలో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అనేక పోరాటాలు, ఉద్యమాలు, కార్యక్రమాల్లో క్రియాశీలంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో పలు సందర్భాల్లో కేసులు ఎదుర్కొని జైలు జీవితం కూడా గడిపినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో ఆయనతో పాటు గెలిచిన పలువురు కౌన్సిలర్లు వివిధ కారణాలతో పార్టీలు మారినప్పటికీ, తంగెళ్ల లక్ష్మణ్ మాత్రం కాంగ్రెస్ పార్టీపైనే విశ్వాసం ఉంచి కొనసాగుతున్నారని ఆయన అనుచరులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు సీనియర్ కార్యకర్తలను పక్కనపెట్టే విధంగా ఉన్నాయన్న అభిప్రాయం కొంతమంది కార్యకర్తల నుంచి వ్యక్తమవుతోంది. 2005 సంవత్సరంలో కొత్తగూడెం మున్సిపాలిటీ 17వ వార్డు నుంచి తంగెళ్ల లక్ష్మణ్ భార్య తంగెళ్ల కనక లక్ష్మి కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలుపొందారు. అనంతరం 2019లో తంగెళ్ల లక్ష్మణ్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా, ఆయన పార్టీని వీడలేదని పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

ఇటీవల ఆయన ప్రాతినిధ్యం వహించిన డివిజన్ పరిధిలోనే, ఆయనకు ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించిన సమావేశానికి కొందరు నాయకులు హాజరుకావడం తనను మానసికంగా కలచివేసిందని, అయితే పార్టీ సమావేశాన్ని భంగం కలిగించకూడదనే ఉద్దేశంతో తాను స్వచ్ఛందంగా వాకౌట్ చేసినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో పార్టీకి సంబంధం లేని వ్యక్తులు సమావేశాలు నిర్వహించడం, స్థానిక కౌన్సిలర్‌కు సమాచారం లేకుండా కార్యక్రమాలు జరగడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత కలిగిన సీనియర్ కార్యకర్తల కొరత ఏర్పడే అవకాశముందన్న ఆవేదనను పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ దుస్తుల పంపిణీ





చర్చ ములుగు జిల్లా బ్యూరో 8 జనవరి :ములుగు జిల్లా శ్రీ సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం గంగారం గ్రామపంచాయతీ లోని అన్నారం గుత్తి కోయగూడెంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారి ఆదేశాలతో అభయ ఫౌండేషన్ ములుగు జిల్లా "ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" అధ్యక్షులు శ్రీ దివాకర టీ ఎస్ ఐఏఎస్ గారి సూచనలతో 20 కుటుంబాలకు "అభయ ఫౌండేషను వారు పంపించిన 6 కుర్తాలు, 44 పిన్నోస్ ,44 బ్లౌజ్ లు, 16 బ్లాంకెట్స్, 44 నెక్కర్స్, 6 పైజామాలు, 26 ట్రవుసెస్, 66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను గ్రామపంచాయతీ సర్పంచ్ బడే రజిత ,ఉపసర్పంచ్ కోమల ల ఆధ్వర్యంలో గురువారం రెడ్ క్రాస్ ములుగు జిల్లా పాలక మండలి సభ్యులు కోగిల సారయ్య ,గోవర్ధన్ రెడ్డి సురేష్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండూరి నరేష్ రమేష్ తో పాటు గొత్తి కోయ గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ నారాయణ విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:పాల్వంచ: స్థానిక నెహ్రూ నగర్ లోని నారాయణ పాఠశాల, పాల్వంచ బ్రాంచ్‌లో ఈటెక్నో విద్యార్థులకు నాసా ప్రాజెక్టులో పాల్గొనే విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్వంచ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ జి. భద్రు మరియు విశిష్ట అతిథిగా ఫిజిక్స్ ఫ్యాకల్టీ కె. రామనాథం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నాసా ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత మరియు పరిశోధన ఆసక్తి పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు గొప్ప ప్రేరణనిచ్చిందని తెలిపారు, ఈ టెక్నో ఉపాధ్యాయ బృందం, నాసా ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వీ-హబ్ భవన పనులు పూర్తి చేయాలి

- రంగంపల్లి లోని వీ-హబ్ నూతన భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



చర్చ ,పెద్దపల్లి:వీ-హబ్ భవన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .గురు వారం పెద్దపల్లి మండలంలోని రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న వీ-హబ్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నూతన వీ-హబ్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేలా వీ-హబ్ భవనాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో మహిళలకు చాలా మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు.వీ-హబ్ కేంద్రంలో మహిళలకు శిక్షణ అందించేందుకు అవసరమైన ఫర్నిచర్, పరికరాలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ పవన్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంచిన జ్వాల యూత్




చర్చ ములుగు జిల్లా బ్యూరో జనవరి 8: (ఏటూరు నాగారం) :జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాదిరాజు ప్రకాష్‌రాజు రమాదేవి దంపతుల గార్ల సహకారం తో ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలోని పలువురు వృద్ధులు, ఏ ఆధారం లేని అభాగ్యులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యాన్ని కాపాడటమే తమ లక్ష్యం ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గారు, ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ గారు, ప్రచారకార్యదర్శి గుగ్గిరి మహేష్ సభ్యులు కన్నెబోయిన సంతోష్ పానేం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల పాపాలే...తెలంగాణకు శాపాలైనయ్.లి

- నీళ్లు నిధులు నియామకాల ట్యాగ్ లైన్ తోనే దోపిడీకి తెరదీశాయ్
- క్రిష్ణా జలాల వాటాలో తెలంగాణ మొదటి దోషి కాంగ్రెస్సే
- కేసీఆర్ పాలనలో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లింది
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పునర్విభజన చట్టంలో చేర్చనేలేదు
- అనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయలేదు
- సెక్షన్ 89లో పాలమూరు ప్రస్తావనే లేనప్పుడు జాతీయ హోదా ఎట్లా అడిగారు
- అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ పచ్చి అబద్ధాలాడారు
- తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎత్తి చూపింది బీజేపీయే
- అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటుకు క్రుషి చేసింది బీజేపీయే
- ఆధారాల చూపిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులను ఎండగట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్





చర్చ :-బ్యూరో కరీంనగర్ :కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల పాపాలే...తెలంగాణ ప్రజల పాలిట శాపాలయ్యాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నీళ్లు నిధులు నియామకాల ట్యాగ్ లైన్ తోనే ఆ రెండు పార్టీలు దోపిడీకి తెరదీశాయని మండిపడ్డారు. క్రిష్ణా జలాల వాటాలో తెలంగాణకు అన్యాయం జరిగిందని, ఇందులో మొదటి దోషి కాంగ్రెస్సేనని దుయ్యబట్టారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 89వ సెక్షన్ లో పలు ప్రాజెక్టులున్నప్పటికీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రస్తావనే లేదని కుండ బద్దలు కొట్టారు. అట్లాంటప్పుడు జాతీయ హోదా ఎట్లా అడిగారని ప్రశ్నించారు.కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ నీళ్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యాంశాలు...గత వారం పదిరోజులుగా నీళ్ల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామాలాడుతున్నాయి. 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా కాంగ్రెస్, అవినీతిపై విచారణ లేకుండా బీఆర్ఎస్ కలిసి నాటకాలాడుతున్నయ్. నిజానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన పాపాలు...తెలంగాణ ప్రజలకు శాపాలైనయ్. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలాడారు. పాలమూరు రంగారెడ్డి విషయంలో బీఆర్ఎస్ తీరుపై ఉద్యమం చేసింది బీజేపీయే. అనాడు కాంగ్రెస్ ఎన్నడైనా ఉద్యమాలు చేసిందా

కేసీఆర్ పై ఒత్తిడి తెచ్చి మెడలు వంచింది బీజేపీయే. తెలంగాణకు అన్యాయం జరగొద్దని అనేక మీటింగ్ లు పెట్టింది కేంద్రమే. తెలంగాణకు నీళ్ల అన్యాయం చేసిన మొట్టమొదటి దోషి కాంగ్రెస్సే. ఉమ్మడి ఏపీలో క్రిష్ణా వాటాలో 811 టీఎంసీలుంటే...ఏనాడూ తెలంగాణకు 200 టీఎంసీలకు మించి నీటిని వాడుకోకుండా ఇక్కడి ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్సే. గోదావరిలో 1486 టీఎంసీల నీటి వాటా ఉంటే....తెలంగాణలో ఎన్నడూ 500 టీఎంసీలకు మించి వాడుకోలేదు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంపై సీఎం రేవంత్ అబద్ధాలాడారు. రాష్ట్ర విభజన యాక్ట్ లోనూ తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్సే. ఏపీ పునర్విభజన యాక్ట్ సెక్షన్ 89 ప్రకారం... రాష్ట్ర విభజన నాటికి నిర్మాణంలో, ప్లాన్ లో ఉన్న నీటి ప్రాజెక్టులపై అభ్యంతరం తెలపొద్దని స్పష్టంగా ఉంది. ఆ సెక్షన్ లో ఏపీలోని 4, తెలంగాణలోని 2 ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పొందుపర్చారు. మరి తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పొందుపర్చలేదు?. అనాడు అధికారంలో ఉన్న ఈ సోకాల్డ్ కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయలేదు?. పునర్విభజన యాక్ట్ లోని సెక్షన్ 89లో పాలమూరు ప్రస్తావనే లేనప్పుడు జాతీయ హోదా ఎట్లా అడిగారు వైఎస్ పాలనలో పోతిరెడ్డిపాడు ద్వారా ప్రతిరోజు సగటున 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలిస్తే ఎందుకు ఆపలేక పోయారు?. నీళ్ల విషయంలో పదేళ్ల కేసీఆర్ పాలనలోనూ తెలంగాణకు మరణ శాసనమైంది. నీళ్లు నిధులు నియామకాలనే ట్యాగ్ లైన్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నరు. కేసీఆర్ సీఎం అయిన కొత్తలో "తెలంగాణకు కేసీఆర్ అనే అణుబాంబు ఉంది.చంద్రబాబు... నీ ఆటలు సాగవ్."అని డాంబికాలు పలికిండు. అవన్నీ పిట్టల దొర మాటలేనని తేలిపోయింది. ఏపీ ప్రభుత్వానికి అమ్ముడుపోయి అనాడు కేసీఆర్ క్రిష్ణా జలాలను తాకట్టు పెట్టిండు. క్రిష్ణా జలాల్లో తెలంగాణకు 575 టీఎంసీల వాటా రావాల్సి ఉంటే... 299 టీఎంసీలకే ఒప్పుకుని సంతకం చేసి దక్షిణ తెలంగాణకు తీరని ద్రోహం చేసిన మోసగాడు కేసీఆర్. ఏపీకి కేసీఆర్ అమ్ముడుపోయి అపెక్స్ కౌన్సిల్ సాక్షిగా 299 టీఎంసీల నీళ్లు చాలని చేసిన సంతకాల ఒప్పందాన్ని మొట్టమొదట బయటపెట్టిందే నేను. ఎవరిని అడిగి 299 టీఎంసీల నీళ్లు చాలని ఒప్పుకున్నారు? అదేమైనా కేసీఆర్ జాగీరా? ఇప్పటికీ నోరు మెదపని మూర్ఖుడు కేసీఆర్. తెలంగాణ వద్దాక పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 4.3 టీఎంసీల నుండి ఏకంగా 13.7 టీఎంసీలకు పెంచినా నోరు మెదపని సన్నాసి కేసీఆర్. ప్రజలను డైవర్ట్ చేసేందుకు "కాళేశ్వరం" పేరుతో కూలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో దోపిడీకి స్కెచ్ వేసిన నాయకుడు కేసీఆర్. రూ.30 వేల కోట్ల ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచి వేల కోట్లు దోచుకున్న దోపిడీ దొంగ కేసీఆర్. రెండోసారి అధికారం చేపట్టాక పాలమూరు రంగారెడ్డి పేరుతో రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరియ్యని దుర్మార్గుడు కేసీఆర్. రూ.80 వేల కోట్ల ప్రతిపాదనలతో రూపొందించిన పాలమూరు ప్రాజెక్టులో భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీల అంతాలే లేవు. ఇదేందని నిలదీస్తే.... లక్షన్నర కోట్లతో పాలమూరు రంగారెడ్డి అంచనాలు పెంచి దోచుకోవా లనుకున్నడు.పాలమూరు రంగారెడ్డి పేరుతో కమీషన్లు దండుకోవడమే కేసీఆర్ పనిగా పెట్టుకున్నడు. వేల కోట్లు దోచుకున్నా ప్రజలు రెండోసారి అధికారం అప్పగిస్తే... కేసీఆర్ మరింత బరితెగించారు. క్రిష్ణా జలాల వాటా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను మోదీ నాయకత్వం పలుమార్లు ప్రస్తావించి హెచ్చరించినా పట్టించుకోలేదు. నిలదీసిన మమ్ముల్ని పిట్టకథలు చెబుతూ కేసీఆర్ హేళన చేశారు. క్రిష్ణా బేసిన్ లో బచావత్-2 ప్రకారం... ఉమ్మడి ఏపీ వాటా 1005 టీఎంసీలు ఉన్నాయని, అందులో 600 నుండి 700 టీఎంసీల వరకు నీళ్లను వాడుకునే అవకాశం తెలంగాణకు ఉంది.రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు విన్పిస్తే ఇది సాధ్యమవుతుందని చెప్పినా కేసీఆర్ పెడచెవిన పెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంవల్ల క్రిష్ణా నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ కేంద్రం అనేకసార్లు హెచ్చరించింది. నీళ్ల విషయంలో పాలకుల తప్పిదాలను సరిదిద్దడానికి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లను ఏర్పాటు చేసింది నిజం కాదా?. కేసీఆర్ పాలనలో ఏపీ ప్రభుత్వం అక్రమంగా సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించింది నిజం కాదా?. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్... పత్రికల్లో, టీవీల్లో పెద్ద ఎత్తున వార్తలు వచ్చినా పట్టించుకోని మూర్ఖుడు కేసీఆర్. ఏపీ ప్రభుత్వం ఒప్పందానికి మించి 38 టీఎంసీల నీళ్లను అదనంగా వాడుకుంటూ మొత్తుకున్నా ఫాంహౌజ్ కే పరిమితమైంది నిజం కాదా?. కేసీఆర్ చేసిన రీడిజైన్ల రిడిక్యులస్ అని రాసినా పట్టించుకోలేదే. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మొత్తుకున్నా వినని నాయకుడు కేసీఆర్. అప్పటి ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో ప్రగతి భవన్ లో మీటింగ్ పెట్టుకుని 'చేసిన్ను లేవ్... బేషజాల్లేవ్' అని మాట్లాడింది నిజం కాదా?రాయలసీమను అనపురమైన్ను నీళ్లను తరలించేందుకు సిద్ధమని ఒప్పుకుంది నిజం కాదా? నాటి మంత్రి రోజా గులాబీ రేకులతో స్వాగతం పలికితే రొయ్యల పులుసు తిని "రాయలసీమను రతనాల సీమగా మారుస్తా"నని కేసీఆర్ అనలేదా?. రోజా ఇంట్లో తెలంగాణ విలన్ గా మారిన కేసీఆర్...రోజా పెట్టిన రొయ్యల పులుసు, గులాబీ రేకుల స్వాగతంతో ఖుషీ అయ్యి ఏపీకి పెద్దన్నగా మారతానని డాంబికాలు పలకలేదా?కేసీఆర్ సర్కార్ అవినీతి, అక్రమాలు బయటపెడుతున్న కల్వకుంట్ల కవితకు హ్యాట్సాఫ్. ఎవరు అవినీతి, అక్రమాలు బయటపెట్టినా కేంద్రం వారికి సహకరిస్తుంది. రోజా ఇంట్లో దావత్ వెనుక ఉన్న మర్మమేంటో కూడా కవిత బయటపెట్టాలని కోరుతున్నా. అనాడు రోజా పెట్టిన నాన్ వెజ్ తిని తిరుమల టూర్ ను కూడా కేసీఆర్ రద్దు చేసుకున్నడు. కేసీఆర్ తెలంగాణకు చేసిన నీళ్ల ద్రోహాన్ని ఎండగడుతూ అడుగడుగునా ఉద్యమాలు చేసింది బీజేపీయే. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష హోదాలో అనేకసార్లు కేసీఆర్ కు లేఖలు రాసి హెచ్చరించిన.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని ఉద్యమాలు చేసిన. జల్ శక్తి శాఖలో అడ్వయిజర్ గా ఉన్న వెదిరె శ్రీరామ్ హెచ్చరిక్. ఆ రాష్ట్రానికి అన్యాయం జరగకూడదని నిరంతరం తపన పడ్డారు. తెలంగాణకు కేసీఆర్ చేస్తున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు నా దృష్టికి తెచ్చారు. కేసీఆర్ పట్టించుకోకపోవడంతో...అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాసింది నేనే. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెడుతున్నాం...రావాలని ఏపీ, తెలంగాణ సీఎంలను ఆహ్వానించినా వెళ్లని మూర్ఖుడు కేసీఆర్. ఏపీ ప్రభుత్వంతో కుమ్మక్కై అపెక్స్ కౌన్సిల్ కు రాకుండా కావాలనే దుమ్మా కొట్టిన నాయకుడు కేసీఆర్.ఆ తరువాత కూడా తెలంగాణ కోసం మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి రెండోసారి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టించినా కేసీఆర్ రాలేదు. కేసీఆర్ చేసిన అన్యాయాన్ని నిలదీస్తు... బీజేపీ ఢిల్లీ నుండి గల్లీదాకా నిరసనలు చేసింది. తెలంగాణ నుండి తీవ్రమైన ఒత్తిడి రావడంతో కేసీఆర్ 575 టీఎంసీల నీరు కావాలంటూ యూ టర్న్ తీసుకుంది నిజం కాదా? రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపాలని అనేకసార్లు సీఎంకు, కేంద్రానికి లేఖ రాసింది నేనే. కేసీఆర్ ద్వారా లేఖ రాసి ఆ ప్రాజెక్టును ఆపింది కేంద్రమే. తెలంగాణకు అన్యాయం జరగకుండా ఆపింది మేమేనని లేకుండా ఇయ్యాళ కాంగ్రెస్, బీఆర్ఎస్ అసెంబ్లీ సాక్షిగా బూతులు తిట్టుకుంటూ, అబద్దాలాడుతూ ప్రజలను మోసం చేస్తున్నాయి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపింది మేమేనని బాకాలు కొడుతున్న కాంగ్రెస్ దమ్ముంటే రుజువు చేయగలరా? అనాడు కాంగ్రెస్ నేతల అడ్రస్ కూడా లేదు. నీళ్ల చరిత్ర కంటే కేసీఆర్ వ్యవహారశైలి, ఆయన చరిత్రను ఎక్కువ చదివిన. కేసీఆర్ అబద్ధాలకే ఎక్కువ ప్రచారం జరిగింది. కేసీఆర్ బ్రేకింగ్ న్యూస్ తో అబద్ధాలు ప్రచారం చేస్తే...కేంద్ర జల్ శక్తి గజేంద్రసింగ్ షెకావత్ తో ప్రెస్ మీట్ పెట్టించి షేక్ చేయించిన. ఆ దెబ్బకు కేసీఆర్ ఫాంహౌజ్ కు పారిపోయాలో తప్ప నోరు మెదపలేదు. ఇప్పటికైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొంగ నాటకాలు ఆపాలి. కాంగ్రెస్ 6 గ్యారంటీలపై చర్చ జరపాలి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనా అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి. నీళ్ల విషయంలో దక్షిణ తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతున్నా. అందుకోసం కలిసి రావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను కోరుతున్నా. ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా...చట్ట ప్రకారం నీటి వాటా పంపిణీ జరగాలన్నదే బీజేపీ అభిమతం.కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని రేవంత్ రెడ్డి ఎందుకు కోరడం లేదు. రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితం ఎందుకయ్యారో రేవంత్ సమాధానం చెప్పాలి. కేంద్రం ఏమీ చేయలేదని చెబుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు... తెలంగాణకు మోదీ ప్రభుత్వం 11 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లు ఇచ్చిన విషయాన్ని ఎందుకు చెప్పడం లేదు?. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నయాపైసా కూడా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కూడా కేంద్రంపై మాట్లాడటం హాస్యాస్పదం. తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎన్నడూ రాజీపడకుండా ఉద్యమించిన చరిత్ర బీజేపీదే. క్రిష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఎదుట సరైన వాదనలు విన్పిస్తే తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దవచ్చని పదేపదే కోరుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు. అసెంబ్లీలో నీళ్ల విషయంలో తెలంగాణకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు చేసిన అన్యాయంపై మాట్లాడే అవకాశం కూడా బీజేపీ ఎమ్మెల్యేలకు ఇవ్వలేదు. కమీషన్ల కోసమే ప్రాజెక్టుల కట్టాలనే మైండ్ సెట్ ను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మార్చుకోవాలి... అప్పుడే తెలంగాణకు న్యాయం జరుగుతుంది. తెలంగాణకు న్యాయం చేసే విషయంలో కేంద్రం నిరంతరం సహకరిస్తూనే ఉంటుంది.

# టిక్కెట్ ఎవరికి ఇచ్చినా గెలిపిస్తాం...

- సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి
- కలిసికట్టుగా ప్రచారం చేసి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం
- గడప గడపకూ వెళ్లి కేంద్రం చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లు అడుగుతాం
- బీజేపీకి ఓటేయకపోతే కరీంనగర్ ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కు బాసటగా నిలిచిన కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు
- టిక్కెట్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని తేల్చిన బండి సంజయ్
- మా కుటుంబ సభ్యులతో పైరవీ చేయిస్తే టిక్కెట్ కట్
- బీజేపీలో కుటుంబ సభ్యుల జోక్యం ఉండబోదు
- గెలుపు గుర్రాలకే సీట్లు ఇవ్వబోతున్నట్లు స్పష్టీకరణ
- కరీంనగర్, వరంగల్ కు ఉన్న తేడాను వివరించాలని కోరిన బండి సంజయ్
- "అన్నా...టిక్కెట్ ఎవరికి ఇచ్చినా మా డివిజన్ లో బీజేపీ





చర్చ :-బ్యూరో కరీంనగర్ :అభ్యర్థిని గెలిపిస్తాం. దయచేసి సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి. మాకు టిక్కెట్ రాకపోయినా నారాజ్ కాబోం. రెబల్ గా పోటీ చేయబోం. కలిసికట్టుగా ప్రచారం చేసి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం" అంటూ కరీంనగర్ కార్పొరేషన్ కు చెందిన బీజేపీ నాయకులంతా ముక్తకంఠంతో నినదించారు. ఈరోజు కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ నాయకుల సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షలు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, కోమల ఆంజనేయులు, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, బోయినపల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత ఏ క్షణమైనా మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీకి మంచి వాతావరణం ఉందని, ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారని చెప్పారు. టిక్కెట్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. తాను ఎవరికీ టిక్కెట్లు ఇస్తానని హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. కొంతమంది తన కుటుంబ సభ్యుల ద్వారా టిక్కెట్ల వ్యవహారంలో ఒత్తిడి చేయిస్తున్నారని, అలాంటి వారికి టిక్కెట్ ఇవ్వబోనని తేల్చి చెప్పారు. బీజేపీలో కుటుంబ సభ్యుల జోక్యం ఉండబోదని స్పష్టం చేశారు. టిక్కెట్ల కేటాయింపులో ఏయే అంశాలను పరిగణలోకి తీసుకోవాలో సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకుల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన నాయకులంతా "టిక్కెట్ ఎవరికి ఇచ్చినా మా డివిజన్ లో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తాం. దయచేసి సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి. మాకు టిక్కెట్ రాకపోయినా నారాజ్ కాబోం. రెబల్ గా పోటీ చేయబోం. కలిసికట్టుగా ప్రచారం చేసి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం" చేతులెత్తి ముక్తకంఠంతో నినదించారు. దీంతోపాటు గడప గడపకూ వెళ్లి కేంద్రం చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లు అడుగుతామని చెప్పారు. బీజేపీకి ఓటేయకపోతే కరీంనగర్ ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తామని తెలిపారు. ప్రజల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉన్న నేపథ్యంలో బయట పార్టీల నుండి ఎంతో మంది నాయకులు రావడానికి ప్రయత్నిస్తున్నారు. అందులో అవినీతిపరులను, కబ్జాదారులను మాత్రం చేర్చుకోవద్దని కోరారు.

## నిరుద్యోగుల పై కాంగ్రెస్ సర్కార్ తీరు సరైంది కాదు

– బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



చర్చ, వైరా:హైదరాబాద్ అశోక్ నగర్ లో ఉద్యోగాల నోటిఫికేషన్ ల కోసం శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న నిరుద్యోగుల పై లాఠీ ఛార్జ్ జరిపిన కాంగ్రెస్ రేవంత్ సర్కార్ చర్యను హేయమైనదని, తీవ్రంగా ఖండించారునిరుద్యోగులను వాడుకొని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి అధికార మదంతో విర్రవీగుతు నిరుద్యోగుల రక్తం కళ్ళ చూస్తున్నాడని విమర్శించారు.కొత్త నోటిఫికేషన్లు రాకపోగా అభయ హస్తం లో ఇచ్చిన హామీలన్నీ నీటి బుడగలై తేలిపోయాయని అన్నారు. ప్రజా పాలన పేరిట ప్రజా వంచనకు పాల్పడుతున్న రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చేర్చే రోజు దగ్గర పడిందని హెచ్చరించారు. నిర్బంధాలు మాని, నిరుద్యోగ న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని, విద్యార్థి నిరుద్యోగుల పై లాఠీఛార్జ్ చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని గిరిబాబు డిమాండ్ చేశారు

## ఘనంగా ముగిసిన బెటాలియన్ అన్యువల్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:2025–26- బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు రసవత్తరంగా సాగిన వార్షిక క్రీడలు గురువారం విజయవంతంగా ముగిసినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరై ఫైనల్ కు ఎంపికైన అయిన 4x 100 రిలే , టగ్ ఆఫ్ వార్ ఆటలను ప్రారంభించారు. తదనంతర వివిధ కంపెనీల పోలీసు క్రీడా సిబ్బంది , అధికారులు కలెక్టర్ కి గౌరవ వందనం గా మైదానము నందు కవాతు నిర్వహించి వారికి గౌరవ వందనం సమర్పణ జరిగింది. అలాగే క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బంది , అధికారులకు కలెక్టర్ చేతుల మీదుగా కమాండెంట్ బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు పోలీసు సిబ్బంది కి మానసిక ఉత్సాహం , శారీరక దృఢత్వం పెంపొందించడం లో క్రీడలు ఎంతగానో దోహదంచేస్తాయి అని తెలియచేశారు. అలాగే క్రీడలలో విజయం సాధించిన పోలీసు సిబ్బందిని అభినందించి, ముందు ముందు జరగబోయే రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీ లలో ఎంపిక అయ్యి , అక్కడ కూడా ఉత్తమ ప్రతిభ కనపరచాలని కోరుకుంటూ క్రీడా కారులను మరో మారు అభినందించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు, కె.శంకర్,ఆర్.ఐ లు ,ఆర్.ఎస్. ఐ లు మరియు బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేయడం జరిగింది.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



చర్చ :-కరీంనగర్ :అలకాపురి కాలనీ డివిజన్ నెంబర్ 9 లో 10 లక్షలతో సిసి రోడ్డు పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శివారు కాలనీలలో సీసీ రోడ్లు డ్రైనేజీలు ఇంకా పూర్తి చేయాల్సినవి చాలా ఉన్నాయని సాధ్యమైనంత వరకు నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుంట రాజేందర్ రెడ్డి చర్ల పద్మ,బత్తిని నంద్రయ్య,ఇన్నారెడ్డి,గంగుల దిలీప్, వేణుగోపాల్ కర్ర తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలురు వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాసిల్దార్ సురేష్ బాబు



చర్చ: వైరా :వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఉన్న బీసీ బాలుర వసతి గృహం నందు వైరా తాసిల్దార్ సురేష్ బాబు గురువారం సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ బాబు విద్యార్థులను ప్రతిరోజు భోజనం ఏ విధంగా ఉంటుంది రుచికరంగా ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు ,విద్యార్థులు తోపాటు కొద్దిసేపు ముచ్చటించారు, అనంతరం తాసిల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలను పరిశీలించడం జరిగిందని ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు, వసతి గృహం వార్డెన్ కరుణాకర్,జాని ఇతరులు పాల్గొన్నారు

## వైరా పశుసంవర్ధక శాఖ (1962 )అంబులెన్సు ఆకస్మిక తనిఖీ



చర్చ,వైరా: వైరాలోని పశుసంవర్ధక శాఖ అంబులెన్సును ప్రాజెక్ట్ హెడ్ జతి. భగీష్ మిత్రా తనిఖీ నిర్వహించడం జరిగింది. గత మూడు నెలల నుండి వైరా, తల్లాడ, ఏన్కూర్, కొణిజర్ల మండలాల్లో పశువులు, గొర్రెలు, మరియు మేకల కు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించడం జరిగింది. ప్రతినెలా 300 వరకు కేసులు చేస్తూ, మూడు నెలల్లో సుమారుగా 1000కి పైగా పశువుల కు వైద్యం అందించడం చూసి సిబ్బంది ని, మరియు జిల్లా అధికారులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నేరువట్టిన ఎగ్జిక్యూటివ్ దుర్గాప్రసాద్, 1962 జతి. సౌమ్య, మరియు సిబ్బంది మురళి, సతీష్, సలీం పాల్గొన్నారు.

# పొంగులేటి ఇంట ఆత్మీయ 'మాధురి'యం

-స్వరాజ్యమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో పసందైన వంటకం

**చర్చ,ఖమ్మం:** అధికార హోదా కన్నా ఆత్మీయతకే పెద్దపీట వేస్తోంది తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసం. సంక్రాంతి పండుగ అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, తోటి మనుషుల నోరు తీపి చేయడమే అసలైన పండుగ అని చాటుతున్నారు అయన సతీమణి మాధురి. ప్రతీ ఏటా తమను నమ్ముకున్న వారికి రుచికరమైన పిండివంటలు అందించే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు.

**- అమ్మ... అత్తమ్మల పర్యవేక్షణలో.. ఆప్యాయత వడ్డన**

ఈసారి పిండివంటల తయారీలో ఒక ప్రత్యేకత సంతరించుకుంది. తన అత్తమ్మ స్వరాజ్యమ్మ... అమ్మ శ్యామలమ్మల పర్యవేక్షణలో ఈ వంటలను సిద్ధం చేయిస్తున్నారు. కుటుంబంలోని ఈ ఇద్దరు పెద్దల సమక్షంలో... పాతకాలపు రుచులు ఉట్టిపడేలా వంటశాల సందడిగా మారింది. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి... మరీ ముఖ్యంగా ఇంట్లోని పెద్దల మార్గనిర్దేశంలో ఈ వంటకాలు చేయించడం విశేషం.

**- ఘుమఘుమలాడే పసందైన రుచులు**



ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ప్రస్తుతం ఓ పెద్ద వంటిల్లులా మారిపోయింది. నేతి అరిసెలు.... ఫ్లేవర్ బాదుషాలు... మిక్చర్... సెలవంకలు వంటి నోరూరించే రుచులు అక్కడ సిద్ధమవుతున్నాయి. "మా కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కూడా మా కుటుంబ సభ్యులే" అని మాధురి పేర్కొన్నారు. బయట కొన్న స్వీట్ల కంటే తమ చేతులతో చేసి పెట్టే వంటకాల్లోనే నిజమైన ప్రేమ ఉంటుందని ఆమె నమ్మకం.

**- ఏడాది పొడవునా పంచే అనురాగం**



పొంగులేటి కుటుంబానికి పదిమందితో ప్రేమను పంచుకోవడం ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. వేసవిలో అవకాయ పచ్చడి... ప్రతీ సంక్రాంతి పండుగ వేళ పిండివంటలు పంపడం ఆ కుటుంబానికి ఒక ఆచారంగా మారిపోయింది. ఎన్ని పనులున్నా... తమను నమ్ముకున్న మనుషులను గౌరవించే ఈ సంస్కృతి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందరి హృదయాలను హత్తుకుంటోంది.

# ప్రపంచానికి గుండాల వ్యవహరిస్తున్న అమెరికా

**అచ్చంపేట రూరల్ :** అమెరికా () రాజ్యం ప్రపంచానికి గుండాలా వ్యవహరిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. వెనిజులా దేశంలో నిల్వ ఉన్న ఆయిల్, చమురులపై కన్నేసిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెనిజులా దేశ అధ్యక్షున్ని అరెస్టు చేసి బంధించడాన్ని వివిధ దేశాలు ఖండిస్తున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోదీ నోరు మెదపడం లేదని ఆరోపించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీపీఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో



పాల్గొని మాట్లాడారు. వెనిజులా అధ్యక్షున్ని అరెస్టు చేసి బంధించడం సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పేదలు, కూలీలు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల సమస్యల పైన చర్చ జరగలేదని, ఎమ్మెల్యేలు ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకున్నారని ఆరోపించారు. వ్యవసాయ రైతులకు రూ.12 వేలు, మహిళలకు రూ. 2,500, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ , కల్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యల పైన ఉద్యమాలు, పోరాటాలు చేయాలని జిల్లా కమిటీలకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, దేశ్యా నాయక్, శంకర్ నాయక్, మల్లేష్, సైదులు, అంజనేయులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని బెదిరించే స్థాయికి ట్రంప్ రామకృష్ణ ఫైర్

**ఖమ్మం జిల్లా, జనవరి8 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పిచ్చోడి చేతిలో రాయిలాగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక దేశ అధ్యక్షుడి ఇంటిపై దాడి చేసి కిడ్నాప్ చేసే నీచ స్థితికి ట్రంప్ దిగజారారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రపంచాన్ని బెదిరించాలనే దుస్సాహసానికి ట్రంప్ పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. ఇంత జరుగుతున్నా.. ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను సంతృప్తిపరచాల్సిన బాధ్యత మోదీపై ఉందని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల అన్నారని ప్రస్తావించారు. ఒకప్పుడు ప్రపంచ దేశాలకు నాయకత్వం ఇచ్చిన ఇండియా.. ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితికి ఎందుకు దిగజారిందని నిలదీశారు. మోదీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారతదేశానికి విలువ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. (గురువారం) ఖమ్మం జిల్లాలో రామకృష్ణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు వెళ్లారు. అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు రామకృష్ణ.ఖమ్మం నగరంలో ఈ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులంతా ఈ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. 18వ తేదీన నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సంఘీభావంగా ఈ ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. సీపీఐ ఆవిర్భావం నుంచి పోరాటాల పంథ కొనసాగించిందని తెలిపారు. పేదలు, కార్మికుల హక్కుల కోసం ఎంతోమంది జైలుకు వెళ్లారని అన్నారు. దేశం కోసం సీపీఐ ఎన్నో త్యాగాలు చేసిందని ప్రస్తావించారు. వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరాటాల గడ్డ ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో ఖమ్మంలో జాతీయ కౌన్సిల్ సమావేశం ఉంటుందని తెలిపారు. 20వ తేదీ వామపక్ష పార్టీల జాతీయ నాయకులు ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేశామని అన్నారు. 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ సెమినార్‌కు ఎనలేని ప్రాధాన్యత ఉందని వివరించారు. ఈ సెమినార్‌లో వామపక్ష పార్టీలు పాల్గొంటాయని వెల్లడించారు. వామపక్ష పార్టీలు దేశంలో ఇతర పార్టీలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు రామకృష్ణ.పోలవరం ముంపు ప్రాంతాల మండలాల్లో ఈరోజు(గురువారం) సమావేశం ఉందని రామకృష్ణ తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి 2027 మార్చి

# బంకర్ బెడ్స్ కుంభకోణంపై ధర్నా బీఆర్ఎస్వీ నేతల అరెస్ట్

**హైదరాబాద్ :** బంకర్ బెడ్స్ కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం విద్యార్థులు ధర్నా నిర్వహించారు. పాఠశాలల్లో బంకర్ బెడ్స్ కోసం జారీచేసిన టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్వీ ఆరోపిస్తోంది. సూత్రధారులపై విచారణకు డిమాండ్ చేస్తూ హైదరాబాద్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేసింది.బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు



శ్రీనివాస్, ఇతర బీఆర్ఎస్వీ నాయకుల ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఈ ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. గెల్లు శ్రీనివాస్‌ను, ఇతర నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రూ.100 కోట్ల కుంభకోణం జరిగిన తీరును వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సర్వశిక్ష అభియాన్ పథకంలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు బంకర్ బెడ్స్ కొనుగోలు కోరు విద్యాశాఖ టెండర్ జారీచేసిందని చెప్పారు. కేసీఆర్ హయాంలో మీసీఈ లకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 100 కిలోల బరువుండే బెడ్స్‌కు ఒక్కోదానికి 12 వేల లెక్కన టెండర్లు పిలిచారని తెలిపారు.ఇప్పుడు 75 కిలోల బరువుంటే బెడ్స్‌కు ఒక్కోదానికి రూ.33,446 చొప్పున టెండర్‌లు పిలిచారని ఆరోపించారు. మొత్తం 45 వేలకు పైగా బెడ్స్ అవసరం ఉన్నాయని, అంటే కొత్త టెండర్లతో దాదాపు రూ.100 కోట్లకుపైన ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని అన్నారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్త టెండర్లు రద్దు చేసి స్థానిక మీసీఈలకు ఉపాధి కల్పించే విధంగా నాణ్యత కలిగిన బంకర్ బెడ్స్ పాఠశాలలకు అందేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని గెల్లు చెప్పారు.

# నా రాజ్యం ఉన్నది నా ఇష్టం ఉన్నట్టు చేసుకుంటా అంటే కుదరదు


**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్‌కు ఓ చరిత్ర ఉంది, సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ విషయమై తలసాని మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన లీ ప్యాలెస్‌లో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీరోడ్ లోని గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు వెల్లడించారు.సికింద్రాబాద్ అంటే లష్కర్ బోనాలు, రాష్ట్రపతి నిలయం, డిఫెన్స్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆర్ట్స్ కాలేజీ, మహబూబ్ కాలేజ్. చరిత్ర ఉన్నప్పటి నుంచి జంట నగరాలు.. అంటే ట్యాంక్ బండ్ అటువైపు హైదరాబాద్- ఇటువైపు సికింద్రాబాద్, కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి గ్రామం, సైబరాబాద్ గ్రామం, శంషాబాద్ గ్రామం.. అవి గ్రామాలు



కాలక్రమేణా విస్తరించబడ్డాయి. కానీ చరిత్ర ఉన్నట్వంటి సికింద్రాబాద్ పేరు మార్చి మూడు కార్పోరేషన్లుగా.. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి చేయడమంటే సికింద్రాబాద్ చరిత్ర మార్చేసే ప్రయత్నం. ఆ రోజుల్లో డిఫెన్స్ ఇక్కడికొచ్చినప్పుడు వాళ్ల ఒప్పందం ప్రకారం 1809లో సికింద్రాబాద్ ఏర్పడింది.ఎప్పుడు చూసినా నార్త్ జోన్ ఏరియా సికింద్రాబాద్ ప్రాంతమంతా ప్రశాంతమైన వాతావరణం కనిపిస్తుంది, అన్ని మతాలు కలిసి సమానంగా చూడబడే సికింద్రాబాద్ ప్రాంతాన్ని రాచరిక పాలన కొనసాగిస్తా.. ఏదో నా రాజ్యం ఉన్నది నా ఇష్టం ఉన్నట్టు చేసుకుంటా అనుకోవడం సాగదని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనే విషయాన్ని మరిచి రాచరిక పాలన సాగిస్తామంటే ఊరుకునేది లేదని తలసాని హెచ్చరించారు. గ్రామం నుండి క్రమక్రమంగా విస్తరించిన ప్రాంతం మల్కాజిగిరి,సికింద్రాబాద్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. డివిజన్ల విభజన కూడా అంతా గందరగోళంగా చేశారు. ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా కార్యాలయాలలో కూర్చొని మ్యాప్‌ల ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదు. ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు.

# మిర్యాలగూడ ప్రణయ్ హత్య కేసులో కీలక పరిణామం

**మిర్యాలగూడ :** ప్రణయ్ హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శ్రవణ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రణయ్ పరువు హత్య కేసులో గతంలో అమృత బాబాయ్ శ్రవణ్ కుమార్‌కు న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. శ్రవణ్ జీవిత ఖైదును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిటిషన్ విచారణ ముగిసేవరకు బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరాడు.



తెలంగాణ హైకోర్టు శ్రవణ్ వయసు, జైలు జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని బెయిలు మంజూరు చేసింది.దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసు..2018లో జరిగిన ప్రణయ్ హత్య కేసు దేశ

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు విచారణకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ (గురువారం) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే.తాజాగా మరోసారి నోటీసు అందడంతో జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల



సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం.అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షిగా పిలిచినట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్ లో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి బిజీబిజీ






**చర్చ:- మానకొండూర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం చైర్మన్ గా నియామకమైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం హైదరాబాద్ లో బిజీ బిజీ గా గడిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం కాలే యాదయ్య, ప్రొఫెసర్ ఖాసిం తదితరులతో వెంట వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ను కలిసి శాలువాతో సన్మానించారు.అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు పార్టీ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి వారిని సన్మానించారు.

# నిధులు మళ్లించిన కేఆర్ఎంబీ చోద్యం చూస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్, జనవరి 08:** నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎంబీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.జూన్, 2016లో జరిగిన కేఆర్ఎంబీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఖ=పీట్ నిర్ణయం ధిక్కరిస్తూ



టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలిమెట్రీల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు.పోలవరం- నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే ఆగ్రహం ఎవరి కోసమో బానిసలుగా పని చేయొద్దు



వరదయ్యపాలెం(చిత్తూరు): 'నన్ను కాదని, నాకు తెలియకుండా, ప్రొటోకాల్ లేని ఎవరి చేతనో ప్రభుత్వ భవనాలకు భూమిపూజ చేయిస్తారా? మీకు సిగ్గులేదా? మీరు అధికారులా.. పాలేగాళ్లా. ఎవరికోసమో బానిసలుగా పనిచేయొద్దు. భయపడి బతకొద్దు' అంటూ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆదిమూలం ధ్వజమెత్తారు. వరదయ్యపాలెంలో బుధవారం జరిగిన ప్రజాదర్బార్‌లో అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇంకోసారి ప్రొటోకాల్ విస్మరించి అనధికార వ్యక్తుల చేత ప్రభుత్వ కార్యక్రమాలు చేపడితే హైకోర్టులో పిటిషన్ వేస్తానని హెచ్చరించారు. సంతకు వచ్చినట్టు వచ్చే వారు శాశ్వతం కాదని, తాను ఇక్కడే ఉంటానన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ చేపడితే విద్యుత్ శాఖ ఏఈ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులు గైర్హాజరు కావడం దారుణమన్నారు. వారిపై కలెక్టర్, సీఎండీకి ఫిర్యాదు చేస్తానని అన్నారు.

## శ్రీకాళహస్తిలో రెచ్చిపోయిన దుండగులు భారీగా నగదు చోరీ



తిరుపతి, జనవరి 8: జిల్లాలోని శ్రీకాళహస్తి సురావారిపల్లెలో దొంగలు రెచ్చిపోయారు, గత అర్ధరాత్రి ఓ ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు, దాదాపు రూ.15 లక్షల విలువైన నగలు, నగదును ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకున్న తర్వాతే దుండగులు ఈ చోరీకి పాల్పడినట్లు సమాచారం, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రసాద్ నాయుడు అనే వ్యక్తి సూరావారిపల్లెలో నివాసం ఉంటున్నారు, తన అల్లుడి ఇరుముడి కోసం ప్రసాద్ చెన్నైకి వెళ్లారు.ఇదే అదునుగా భావించిన దుండగులు బుధవారం రాత్రి ఇంట్లోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు, దాదాపు రూ.15 లక్షల సొత్తు చోరీకి గురైనట్లు తెలుస్తోంది. ఉదయం పని చేసేందుకు వచ్చిన పనిమనిషి ఇంట్లో దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించింది. వెంటనే ఇంటి యజమాని ప్రసాద్ నాయుడితో పాటు.. పోలీసులకు సమాచారం అందించింది. హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీంతో కలిసి ఆధారాలను సేకరించారు,ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు, అయితే బాధితులు ఇంటికి వచ్చి ఖచ్చితంగా ఎంత మేరకు నష్టం జరిగిందో చెప్పిన తర్వాతే పూర్తి వివరాలు తెలుస్తాయని శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ వెంకటేష్ వెల్లడించారు, దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే అర్ధరాత్రి దొంగతనం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## వైసీపీకి ధీటుగా బదులివ్వండి మంత్రులకు లోకేష్ కీలక సూచనలు



అమరావతి, జనవరి 8: వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి - సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు.మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## అనంత కోర్టుకు బాంబు బెదిరింపు పోలీసులు అలెర్ట్



అనంతపురం, జనవరి 8: అనంతపురం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపింది, రికార్డ్ అసిస్టెంట్, ఫస్ట్ క్లాస్ జిల్లా అడిషనల్ మెజిస్ట్రేట్‌లకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సమాచారం, ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడకు చేరుకుని డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తో కలిసి జిల్లా కోర్టు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు, కోర్టు భవనం అంతా పోలీసులు గాలింపు చర్యలు నిర్వహించారు. భద్రతా కారణాల దృష్ట్యా కోర్టులో ఉన్న ప్రజలందరినీ బయటికి పంపి మరీ తనిఖీలను కొనసాగించారు.బాంబు బెదిరింపు మెయిల్‌పై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ మెయిల్ ఎవరు పంపారు?.. ఎక్కడి నుంచి వచ్చింది? అనే దానిపై ఆరా తీస్తున్నారు. మరోవైపు ఈ ఘటనతో అనంతపురం జిల్లా కోర్టు పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసుల తనిఖీలు పూర్తయ్యే వరకు కోర్టు కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. బాంబు బెదిరింపునకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.అటు ఏలూరు కోర్టు కాంప్లెక్స్‌కు కూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. మధ్యాహ్నం 1:35 గంటలకు మెయిల్ రావడంతో వెంటనే అలర్ట్ అయిన పోలీసులు కోర్టు కాంప్లెక్స్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అలాగే బాంబు స్క్వాడ్‌కు సమాచారం అందించారు. కోర్టులో ఉన్న సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు అందరినీ పోలీసులు బయటకు పంపించేశారు.

## చట్టాలు రాతిపై చెక్కిన శిల్పాలు కావు ఎంపీ షాకింగ్ కామెంట్స్



రాజమండ్రి, జనవరి8 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ)పై బీజేపీ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. విబ్ జీ రామ్ జీ పథకంపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. చట్టాలు రాతిపై చెక్కిన శిల్పాలు కావని అందరూ గుర్తించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంలో కూడా అనేక సవరణలు చేసుకున్నామని ప్రస్తావించారు. (గురువారం) రాజమండ్రిలో పురందేశ్వరి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పురందేశ్వరి.మార్పులు తీసుకొచ్చాం. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో కూడా కొన్ని మార్పులు తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా శాశ్వత నిర్మాణ పనులు పెద్దగా జరగడం లేదని తెలిపారు. అందువల్లే మార్పులు చేయాల్సి వచ్చిందని అన్నారు. పలు రాష్ట్రాల్లో ఈ పథకం ద్వారా కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందడం లేదని తెలిపారు. ఈ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని చాలా డిమాండ్లు ఉన్నాయని గుర్తుచేశారు. వికసిత్ భారత్ సాధించాలంటే వికసిత్ గ్రామాలు ఉండాలని చెప్పుకొచ్చారు పురందేశ్వరి.గ్రామసభల్లో తీర్మానం చేయాలి. గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ముందుగా గ్రామసభల్లో తీర్మానం చేయాలని సూచించారు. తాజాగా ఉపాధి హామీ చట్ట సవరణ ద్వారా 15 రోజుల్లోగా కూలి చెల్లించకుంటే జరిమానాతో కలిపి లబ్ధిదారుడికి అందజేస్తామని స్పష్టం చేశారు. విపత్తుల సమయంలోనూ రైతులను, సాధారణ ప్రజలను ఆదుకు నేందుకు ఈ నిధులు వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రస్తుతం ఈ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం 60శాతం నిధులు ఇస్తే రాష్ట్రా లు 40శాతం సమకూర్చుకోవాలని సూచించారు పురందేశ్వరి. నిధుల దుర్వినియోగం.దీని ద్వారా రాష్ట్రాలపై కూడా బాధ్యత ఉంటుందని తెలిపారు. పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో నిధుల దుర్వినియోగం బయటపడిందని అన్నారు. పనిదినాలు ంగా పెంచి చూపిస్తామని చెప్పుకొచ్చారు. ప్రతిపక్షలు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వ్యవసాయ పనుల సమయంలో ఈ సవరణ ద్వారా పనులను తాత్కాలికంగా నిలుపుదల చేస్తామని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

## కూటమి సర్కార్‌పై జగన్ అసత్యాలు ప్రాజెక్టులపై తప్పుడు ఆరోపణలు



అమరావతి, జనవరి8 : రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో మాట్లాడారు జగన్ మోహన్ రెడ్డి.రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం.'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌అబక్రీశ్రీరెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకుంేందుకు..తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. రాదీజతో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి.777 అడుగుల నుంచే లిఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటున్నారు. తెలంగాణలో లిఫ్టులు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు, శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణే ఆపరేట్ చేస్తుంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు, అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్టుల పనులు జోరుగా సాగుతున్నాయి, తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవు'అని చెప్పుకొచ్చారు జగన్ మోహన్ రెడ్డి.రాయలసీమ పనులు కొనసాగించాం.'2021లో ప్రాజెక్టుల పనులు ఆపేయాలని టీ+ం ఆదేశించింది, అయినా పనులు చేస్తుంటే.. రూ.900 కోట్ల ఫైన్ వేసింది, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాయలసీమ పనులు కొనసాగించాం, ప్రభుత్వం మారగానే రాయలసీమ ఎత్తిపోతలకు చంద్రగ్రహణం పట్టింది, 800 అడుగుల్లోనే 3 టీఎంసీల నీళ్లు తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల చేపట్టాం, రూ.1000 కోట్లు ఖర్చు చేసి పనులు వేగవంతం చేశాం, రాయలసీమ ఎత్తిపోతల పూర్తయితే.. తనకు మంచిపేరు వస్తుందని తెలంగాణలో టీడీపీ కార్యకర్తలతో కేసులు వేయించారు. పోతిరెడ్డిపాడు నుంచి నీరు అందాలంటే 881 అడుగులు ఉంటే కాని నీరు రాదు. 854 అడుగులకు తగ్గితే కేవలం 7 వేల క్యూసెక్కులు మాత్రమే వస్తాయి. ఇరవై ఏళ్లలో కేవలం మూడు, నాలుగు సార్లు మాత్రమే.. కేటాయింపులకు సరిపడా నీళ్లు కిందకు వచ్చాయి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో రాయలసీమ లిఫ్ట్ అవసరమైంది. శ్రీశైలంలో 802 అడుగుల నుంచే నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణ ప్రభుత్వం పనులు ప్రారంభించింది. 800 అడుగుల్లోపు ఉన్నా నీటిని తీసుకెళ్లడానికి పాలమూరు-రంగారెడ్డి మొదలు పెట్టారు. శ్రీశైలంలోకి నీళ్లు రాకముందే జూరాల నుంచి పలు ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలించారు. 777 అడుగుల నుంచి శ్రీశైలం లిఫ్ట్ హౌస్ ద్వారా రోజుకు 4 టీఎంసీల నీళ్లు ఖాళీ చేస్తున్నారు. 20 ఏళ్లలో పోతిరెడ్డిరెడ్డి కింద 3, 4 సార్లు మాత్రమే కేటాయింపులకు సరిపడా నీళ్లు రాయలసీమకు అందాయి. నీళ్లు లేక ఏపీ ప్రజలు అల్లాడుతున్నారు. లిఫ్టులు, పవర్‌హౌస్‌ల ద్వారా రోజుకు 8 టీఎంసీల నీళ్లు ఖాళీ చేస్తున్నారు' అని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.అన్నీ వదిలేశారు..' మనం రోజుకు 0.6 టీఎంసీల నీళ్లు మాత్రమే వాడుకోగలం. ఈ రకంగా తెలంగాణ నీళ్లు వాడుతుంటే ఎప్పుడు నీళ్లు మనకు అందుతాయి. ఎప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు నిండుతుంది. చిత్తూరు జిల్లాలో పుట్టిన చంద్రబాబు సీఎం ఉంటూ ఏమైనా ఆలోచించారా?. పారిశ్రామిక ప్రగతిపై దుష్ప్రచారం చేస్తున్నారు. పరిశ్రమల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారు. అప్పుల్లో గిన్నిస్ రికార్డులకు ఎక్కారు. తనపై గౌరవంతో రాయలసీమ ఎత్తిపోతల ఆపారని.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. రాయలసీమ ప్రజలకు చంద్రబాబు విలన్‌లా మారారు' అని జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు.

## మూడేళ్ల తర్వాత కాదు ఇప్పుడే రా చూసుకుందాం




అనంతపురం, జనవరి 8: రాయలసీమ పౌరుషంపై ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కేతిరెడ్డి వ్యాఖ్యలు రాయలసీమ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డారు. 'నేను రాయలసీమ బిడ్డనే.. నాకు పౌరుషం ఉంది. కానీ కేతిరెడ్డి కుటుంబానికే పౌరుషం లేదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వైసీపీ నేతలు మూడేళ్ల తర్వాత చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారని, దమ్ముంటే ఇప్పుడే రావాలని సవాల్ విసిరారు. 'మూడేళ్ల తర్వాత కాదు.. ఇప్పుడే చూసుకుందాం రండి' అంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.రాయలసీమకు పౌరుషం లేదని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడటం దురహంకారమని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాయలసీమ ప్రజలు చెప్పులతో కొడతారని జేసీ హెచ్చరించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఉప్పు కారం తిన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇప్పుడు ఎక్కడ? ఆయన కొడుకులు ఎక్కడున్నారు? అంటూ ప్రశ్నించారు. ధర్మవరంలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 'గుడ్ మార్నింగ్' అంటూ షో చేయడం తప్ప ప్రజలకు ఏం చేశారని విమర్శించారు. 'పౌరుషం లేని మీరు రాయలసీమ పౌరుషం గురించి మాట్లాడతారా?' అంటూ మండిపడ్డారు. నీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ రాజకీయాలు చేస్తే రైతులే తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కేతిరెడ్డి వద్ద ఉన్న కార్లు, గుర్రాలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు నాయుడు మంచివారు కాబట్టే ఇప్పటి వరకు ఓపికగా ఉన్నామని, అభివృద్ధి కోసం ఆయన తిరుగుతుంటే.. వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఇంకోసారి రాయలసీమ పేరు తీస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. దమ్ముంటే రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని.. చంద్రబాబు ఏం చేశారో?.. జగన్ ఏం చేశారో? ప్రజల ముందు తేలుద్దాం అంటూ జేసీ ఛాలెంజ్ విసిరారు. చీము, రక్తం ఉంటే తాడిపత్రికి రావాలన్నారు. అవసరమైతే మళ్లీ జైలుకి వెళ్లడానికి కూడా సిద్ధమేనని జేసీ స్పష్టం చేశారు. కేతిరెడ్డి కుటుంబం రాయలసీమ ప్రజలను తక్కువ అంచనా వేస్తే తగిన ఫలితం తప్పదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు.

## టీటీడీ పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు




అమరావతి, జనవరి 08: పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది.ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగుపరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది.తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది.

## అమరావతిలో భారీ ఎన్టీఆర్ విగ్రహం డిజైన్ల పరిశీలన



అమరావతి, జనవరి 8: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) భారీ విగ్రహం , స్మృతివనం ఏర్పాటుకు సంబంధించిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం) సచివాలయంలో సమావేశమైంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సంబంధించి ఏర్పాటు చేసిన వివిధ నమూనా డిజైన్లను మంత్రులు పరిశీలించారు. విగ్రహంతో పాటు స్మృతివనం ఇతర డిజైన్లనూ ఫైనలైజ్ చేసేందుకు ఈ సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామంలో కొండపై భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ విగ్రహం సుమారు 3500 టన్నుల కంచు తో తయారు చేయనున్నారు. విగ్రహాలకు సంబంధించి ప్రాజెక్టు నివేదిక ప్రాజెక్టు పరిధిని మంత్రి వర్గ ఉపసంఘం సమీక్షించింది. నమూనా విగ్రహం కొలతలు, భంగిమతో సహా విగ్రహ వివరాలపై తుది నిర్ధారణ చేయనున్నట్లు తెలుస్తోంది. విగ్రహం ఏర్పాటును పర్యవేక్షించే బాధ్యతలను అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏజీఐసీఎల్)కు సర్కార్ అప్పగించింది. సబ్ కమిటీ సమావేశంలో డిజైన్లు, స్థలం, నిర్మాణ ప్రణాళికలపై వివరంగా చర్చించినట్లు తెలుస్తోంది.ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్ హాజరయ్యారు. అలాగే మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( ఎండీ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కాగా... ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి రాజధానిని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. త్వరలోనే డిజైన్లు ఖరారు చేసి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## దేశాన్ని రక్షంచాల్సిన హెూంమంత్రి నీచంగా వ్యవహారిస్తున్నారు ఐప్యాక్ ఆఫీసుల్లో ఈడీ దాడులపై మమతా ఫైర్

**బెంగాల్:** మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలు చేపట్టింది. ఆ సంస్థ సహవ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో కూడా సోదాలు చేస్తోంది. ప్రతీక్ జైన్ తృణముల్ కాంగ్రెస్ ఐటీ సెల్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. అటు ఈడీ దాడులను నిరసిస్తూ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రతీక్ జైన్ నివాసానికి వెళ్లారు. ఫేక్ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణంలో భాగంగా ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు.బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా అయితే,రాజకీయ కుట్రలో భాగంగానే తనిఖీలు చేస్తున్నారని మమత దుయ్యబట్టారు. తమ పార్టీకి చెందిన హార్డ్‌డిస్క్, అభ్యర్థుల జాబితా, సంస్థాగత డేటాను ఈడీ అధికారులు సీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మమత ఆరోపించారు. ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ దాడులను రాజకీయ ప్రేరేపితమైనవిగా ఆమె అభివర్ణించారు. తమ పార్టీకి చెందిన వ్యూహాలను తెలుసుకునేందుకే ఈడీ సోదాలు జరుపుతోందని అన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన నివేదికలను సేకరించడమే ఈడీ పనా అని మమత ప్రశ్నించారు. దేశాన్ని రక్షంచాల్సిన హెూంమంత్రి నీచంగా వ్యవహరిస్తున్నారని అమిత్ షాను ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు సర్



పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తూ మరోవక్క తమ పార్టీకి చెందిన సమాచారాన్ని దొంగలిస్తున్నారని మమత ఆరోపించారు."అసలు ఇక్కడ ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఐ ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్‌కు కాల్ చేశాను. కానీ అక్కడ ఎవరూ ఫోన్? ఎత్తడం లేదు. ఆ తర్వాతే ఈడీ సోదాలు చేస్తుందని, ఫోన్‌లు తీసుకుందని నాకు తెలిసింది. మీ హెూం మంత్రి అమిత్ షాను నియంత్రణలో పెట్టండి. ఒకవేళ మీరు మాతో పోటీపడలేమంటే మరి ఎందుకు బెంగాల్?కు వస్తున్నారు? ప్రజాస్వామ్య పద్ధతిలో మమ్మల్ని ఓడించండి. కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి మా పత్రాలు, వ్యూహాలు, ఓటర్ల డేటాను దొంగిలించాలని చూస్తున్నారు. ఇవన్నీ చేయడం వల్ల మీరు గెలుచుకునే సీట్ల సంఖ్య సున్నాకు చేరుతుంది.ఈ సోదాలు రాజ్యాంగవిరుద్ధం. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ తనిఖీలు చేస్తున్నారు. మా పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా, రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకే ఈడీతో ఈ దాడులు చేయిస్తున్నారు. ఇదేనా ఈడీ పని? బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా? ఎన్నికల్లో గెలిచేందుకు సర్ పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తున్నారు. మరోవైపు టీఎంసీ పార్టీ హార్డ్‌డిస్క్‌ను తీసుకునే ందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నా రు."మమతా బెనర్జీ, బెంగాల్ ముఖ్యమంత్రిప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై బీజేపీ విమర్శలుమరోవైపు ఈడీ దాడులు జరుగుతుం డగా ప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై బెంగాల్ ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువేందు అధికారి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది దర్యాప్తులో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడమే అవుతుందని విమర్శించారు. ఇలాంటి ప్రవర్తన అనైతికం అని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. టీఎంసీతో కలిసి పనిచేస్తున్న ఐప్యాక్ ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడైన ప్రతీక్ జైన్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగానికి హెడ్‌గానూ ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి టీఎంసీతో కలిసి ఐప్యాక్ పనిచేస్తోంది. అయితే, మరికొన్ని నెలల్లో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

## ఎమ్మెల్యే గాలి సంచలన కామెంట్స్ ఆయన ఏమన్నారో తెలిస్తే



**బళ్లారి(బెంగళూరు):** జనవరి 1న నగరంలో జరిగిన అల్లర్ల సమయంలో కాల్పుల కారణంగా రాజశేఖర్‌రెడ్డి మరణించారని, మిస్ ఫైరింగ్ కారణంగా మరణించలేదని ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి సూచనల మేరకు తన ప్రైవేట్ గన్‌మెన్ ఆయనను ఉద్దేశపూర్వకంగా కాల్చాడన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని తన నివాసం వద్ద రాజశేఖర్‌రెడ్డిపై కాల్పులు జరిపిన వీడియోను చూపించి కాల్పులకు, అల్లర్లకు సతీశ్‌రెడ్డికి సంబంధం లేదన్నారు.అల్లర్లు జరిగిన తరువాత సతీశ్‌రెడ్డి రాత్రి 8 గంటలకే వెళ్లిపోయారన్నారు. రాత్రి 9గంటల తరుఆత వచ్చిన నగర ఎమ్మెల్యే నారాభరత్‌రెడ్డి ఏదో విధంగా మహర్షి వాల్మీకి విగ్రహ ఉత్సవాన్ని ఆపాలని, మాపై అపవాదు వ్యాపింపచేయాలని చూశారన్నారు. గన్‌మెన్‌కు సూచించిన విధంగా ప్రతిరోజు తనకార్యాలయానికి వచ్చే రాజశేఖర్‌రెడ్డిపై కాల్పులు జరిపారన్నారు. దీనిని చూసిన ఒకపోలీస్ సాక్షిగా ఉన్నాడని చెప్పారు.తాగిన గంజాయి మత్తులో జనార్దన్‌రెడ్డి ఇంటిని తగలబెట్టి బూడిద చేస్తానని భరత్‌రెడ్డి చెప్పారని ఆయన ఆరోపించారు. జనార్దనరెడ్డిని కాల్చారా అని డీకేసీ అడిగారంటే అయన నా చావును కోరుకుంటున్నట్లు ఉందన్నారు. అలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతానంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. జరిగిన ఈ అల్లర్ల నేపథ్యంలో 17న బీజేపీ పెద్ద ఎత్తున నిరసన తెలపనున్నట్లు వివరించారు. మాజీ మంత్రి శ్రీరాములు, చిన్న పక్కీరప్ప పాల్గొన్నారు.

## రష్యా చమురుపై అమెరికా కొత్త ఆంక్షల బిల్లు భారత్‌పై 500 శాతం సుంకాలు

**అమెరికా :** రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్, చైనా వంటి దేశాలపై ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో అమెరికాలో ద్వైపక్షిక (బైపార్టిసన్) అంక్షల బిల్లుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనాలపై సుంకాలను 500 శాతం పెంచేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు సీనియర్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ సోషల్ మీడియాలో ప్రకట ించారు.బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన కీలక సమావేశం అనంతరం లిండ్సే గ్రాహమ్ ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదిక ఎక్స్?లో వెల్లడించారు. గత కొన్ని నెలలుగా డెమోక్రాట్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెన్‌థల్‌తో కలిసి తాను పనిచేస్తున్న రష్యా ఆంక్షల బిల్లుకు ట్రంప్ అనుమతి ఇచ్చారని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ శాంతి చర్చలు కొనసాగుతున్న సమయంలో ఈ బిల్లు తీసుకురావడం వ్యూహాత్మకంగా సరైన సమయమని గ్రాహమ్ అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ శాంతి కోసం కొన్ని రాయితీలు ఇస్తుంటే, రష్యా అధ్యక్ష డు పుతిన్ మాత్రం మాటలకే పరిమితమై నిరపరాధులను హతమారుస్తున్నారని గ్రాహమ్ విమర్శించారు. రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేసి పుతిన్ యుద్ధ యంత్రాంగానికి ఇంధనం అందిస్తున్న దేశాలపై చర్యలు తీసుకునే



అధికారం ఈ బిల్లు ద్వారా ట్రంప్‌కు లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై ఈ బిల్లు ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వచ్చే వారం ఈ బిల్లుపై బలమైన ద్విపక్ష మద్దతుతో ఓటింగ్ జరగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.అమెరికా కాంగ్రెస్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఈ బిల్లుకు సాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025 అనే పేరు పెట్టారు. ఈ బిల్లు అమలులోకి వస్తే, రష్యాపై మాత్రమే కాకుండా, రష్యాతో వ్యాపారం చేసే వ్యక్తులు, సంస్థలపై కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రష్యా నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే అన్ని వస్తువులు, సేవలపై కనీసం 500 శాతం వరకు కస్టమ్ డ్యూటీ విధించే ప్రతిపాదన ఇందులో ఉంది.ఈ పరిణామాల మధ్య, జనవరి 7న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అమెరికా ప్రతినిధి బృందాన్ని కలిశారు. ఈ భేటీలో స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. రష్యాఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా దౌత్యపరమైన మార్గాలపై ఇరు పక్షలు చర్చించినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, భారత్‌ఉఅమెరికా మధ్య చమురు దిగుమతులు, టారిఫ్‌ల అంశంపై ఇప్పటికే కొంత ఉద్రిక్తత నెలకొంది. ఇటీవల హౌస్ జీఓపీ సభ్యుల సమావేశంలో మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ తనపై అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా భారత్‌పై అధిక టారిఫ్‌లు విధించాల్సి వచ్చిందని, దాంతో మోదీ సంతోషంగా లేరని ట్రంప్ అన్నారు. అయితే, భారత్ వాటిని కొంతవరకు తగ్గించిందని కూడా ఆయన పేర్కొన్నారు."మోదీతో నాకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయన మంచి వ్యక్తి. కానీ టారిఫ్‌ల విషయంలో ఆయన సంతోషంగా లేరు. నన్ను సంతోషపెట్టేందుకు కొన్ని మార్పులు చేశారు" అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు దిగుమతుల నేపథ్యంలో భారత్‌పై మొత్తం 50 శాతం వరకు టారిఫ్‌లు విధించినట్లు ఆయన తెలిపారు. అవసరమైతే భారతీయ వస్తువులపై మరింత టారిఫ్‌లు పెంచే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు.

## ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది

**బంగ్లాదేశ్ :** పొరుగు దేశం బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు కొనసాగుతు న్నాయి. మైమెన్‌సింగ్ నగరంలో ఓ కర్మాగారంలో పనిచేస్తున్న దీపు చంద్ర దాస్ అనే 27 ఏండ్ల హిందూ వ్యక్తిని దైవదూషణ ఆరోపణలపై ముస్లిం గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే. అంతటితో ఆగని మూక.. అతడి మృతదేహాన్ని బహిరంగంగా వేలాడదీసి నిప్పంటించింది. ఈ ఘటన తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. అంతేకాదు, పలువురు హిందువుల ఇళ్లకు నిప్పు పెట్టడం, దాడి



చేయడం, మహిళలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇలా వరుస దాడులతో బంగ్లాలోని హిందువులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇక ఈ దాడులపై బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా స్పందించారు. ఇది అనాగరికమైన, సిగ్గు చేటు చర్యగా అభివర్ణించారు.'బంగ్లాదేశ్‌లో మతపరమైన హింసకు తావులేదు. అయినప్పటికీ ఇలాంటి చర్యలు తరచూ చోటు చేసుకోవడం ఆందోళనకరం. యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశంలో హింస పెరిగిపోయింది. మైనారిటీలకు దేశంలో రక్షణ లేకుండా పోయింది. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ కనీస విధి. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైంది. ఇది బంగ్లాదేశ్ లోని మైనారిటీలకు మాత్రమే కాదు దేశ లౌకిక, ప్రజాస్వామ్య విధానాలకే ముప్పుగా మారుతోంది' అని హసీనా అన్నారు.

## లోక్‌సభ దర్యాప్తు కమిటీ ఏర్పాటుపై జస్టిస్ వర్మ పిటిషన్ తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు

**అలహాబాద్ :** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కోసం లోక్‌సభ విచారణ కమిటీ ఏర్పాటైన తీరును సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. జస్టిస్ వర్మ తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ లుథ్ర వాదనలు వినిపించారు. పార్లమెంటు ఉభయసభల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు విచారణ సందర్భంగా న్యాయవాదులు రోహత్గీ, లుథ్ర తమ వాదనలు వినిపిస్తూ పార్లమెంటరీ ప్యానల్ ఏర్పాటైన




తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ఒకేసారి అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదిస్తే ఉభయ సభలూ సంయుక్త దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని ముకుల్ రోహత్గీ అన్నారు. అయితే, న్యాయమూర్తుల చట్టం-1968లో అలాంటి నిబంధన ఏదీ లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతిపాదిత అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించాక లోక్‌సభ స్పీకర్ దర్యాప్తు కమిటీని నియమించరాదన్న వాదనతోనూ సుప్రీం కోర్టు ఏకీభవించలేదు. దర్యాప్తు కమిటీ ఏర్పాటులో ఏదో లోపం ఉన్నట్టు అనిపిస్తున్నా, అది మొత్తం ప్రక్రియను నిలుపుదల చేసేంత తీవ్రమైనదా? కాదా? అన్నది తేల్చాల్సి ఉందని బుధవారం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో గురువారం సుప్రీం కోర్టు ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## వీధి కుక్కల వివాదంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు


**ఢిల్లీ:** దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్క ల దాడులు, కుక్క కాటు సంఘటనలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు (గురువారం) మరోసారి విచారించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల బెడదపై చర్చ జరుగుతున్న సమయంలో ధర్మాసనం స్పందిస్తూ..



'కుక్కలతో ఇన్ని బాధలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు పెంచుకుంటున్నారు?. వాటి బదులు పిల్లులను పెంచుకోండి. కనీసం అవి ఎవరిపై దాడి చేయవు కదా' అని చమత్కరించింది. ఇంట్లో ఎలుకలను నియంత్రించడంలో పిల్లులు సహాయపడతాయని కోర్టు పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెట్టే వాళ్లు.. వాటి వల్ల ప్రమాదాలు ఎదుర్కొంటున్న సాధారణ ప్రజల మధ్య జరుగుతున్న వాదనలను వింటున్న సందర్భంలో ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కుక్కల మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అవి ఎప్పుడు దాడి చేస్తాయో ఎవరూ ఊహించలేరని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రేబీస్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. వీధి కుక్కలపై ప్రేమ ఉండొచ్చు.. కానీ వాటి వల్ల మనుషులకు ప్రమాదం ఉండకూడదు స్పష్టం చేసింది.కుక్కలు భయపడే మనిషి వాసనను పసిగట్టగలవు, ఆ విషయాన్ని గ్రహించినప్పుడు వాళ్లపై దాడి చేస్తుంది. ఇది వ్యక్తిగత అనుభవం నుంచి మాట్లాడుతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల నుంచి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, ఆసుపత్రులకు వచ్చే రోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోర్టు పేర్కొంది. పాఠశాలలు, కోర్టు ప్రాంగణాలు, హాస్పిటల్స్, ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రదేశాలను కుక్కలు లేని ప్రాంతంగా మార్చాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

## దేశంలోనే అత్యంత జాతీయవాద విశ్వవిద్యాలయం జేఎన్‌యూ


**ఢిల్లీ:** ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షాలకు వ్యతిరే కంగా జరిగిన నినాదాల వివాదంపై జేఎన్‌యూ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి స్పందించారు. యూనివర్సిటీలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని, ప్రస్తుతం ఎలాంటి నిరసనలు జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే జేఎన్‌యూ దేశంలోనే అత్యంత జాతీయవాదం కలిగిన విశ్వ విద్యాలయమని ఆమె అభివర్ణించారు. వందేమాతర గేయాన్ని సైతం వర్సిటీలో ఆలపిస్తున్నామని పేర్కొన్నారు." పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. జేఎన్‌యూ దేశంలోనే అత్యున్నత జాతీయవాద వర్సిటీ. ఇక్కడ వందేమాతర గేయాన్ని ఆలపిస్తాం. అందులో ఎలాంటి వ్యతిరేకత లేదు. ఇతర సంస్థల్లో వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్నారో లేదో మీరు చూడండి."




శాంతిశ్రీ ధూళిపూడి, జేఎన్‌యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ఇదిలా ఉండగ బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలపై జేఎన్‌యూ వీసీ శాంతిశ్రీ ధూళిపూడి విచారణ వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా వలసల అంశంపై ఆమె మాట్లాడుతూ చట్టబద్ధంగా భారత్‌కు వచ్చే వారి పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కలిసిపోయేవారినే తాము స్వాగతిస్తామని చెప్పారు. 1947 నాటి మతపరమైన విభజనను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు."1947లో మనం మత ప్రాతిపదికన జరిగిన విభజనను చూశాం. అది ప్రపంచలోనే అత్యంత హింసాత్మక విభజనల్లో ఒకటి. అందులో ఎంతమంది చనిపోయారో, ఎన్ని హత్యలు జరిగాయో మర్చిపోకూడదు. ఇక్కడ మెజారిటీగా మారి, ఇతరులను మైనారిటీలుగా మార్చాలనుకునే ఆలోచనా ధోరణిని అంగీకరించలేం. అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్? ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారో మనం చూస్తున్నాం. మనం కూడా అదే పని చేస్తున్నామా? ఒక సంపన్న దేశమే అలా భారత్ పరిస్థితిని ఊహించవచ్చు" - వీసీ శాంతిశ్రీ ధూళిపూడి

## స్టిస్ స్వామినాథన్‌ను విమర్శిస్తూ పుస్తకమా

**చెన్నై:** తిరుప్పరంకుండ్రంపై కార్తీక దీపం వెలిగించేందుకు అనుమతిస్తూ తీర్పునిచ్చిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ కీర్తి ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా పుస్తకం ప్రచురించడంపై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం చెన్నైలో ప్రారంభం కానున్న పుస్తక ప్రదర్శనలో ఆ పుస్తకాన్ని పెట్టరాదని ఆదేశించింది. అంతేకాకుండా న్యాయమూర్తిపై విమర్శలు గుప్పిస్తూ ప్రచురించిన పుస్తకాన్ని తక్షణం



స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ పుస్తక ప్రచురణ సంస్థపై సుమోటోగా కేసు నమోదు చేసి, విచారణకు ఆదేశిం చింది. వేలూరుకు చెందిన నవీన్ ప్రసాద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌లో జస్టిస్ స్వామి నాథన్‌పై వ్యక్తిగత దూషణలు, విమర్శలతో ముద్రించిన పుస్తకాన్ని బుక్ ఎగ్జిబిషన్‌లో విక్రయిస్తే అది న్యాయవ్యవస్థలో జోక్యం చేసుకున్నట్లవుతుందని, కాబట్టి ఆ పుస్తకం అమ్మకాలపై నిషేధం విధించాలని కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం శ్రీవాత్సవ, జస్టిస్ జి.అరుళ్‌మురుగన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపి ఆదేశాలు ఇచ్చింది.

## 2025లో మహిళలు మెచ్చిన.. దేశంలోని బెస్ట్ సిటీ ఇదే

**న్యూఢిల్లీ:** గత ఏడాది మహిళలు మెచ్చిన దేశంలోని నగరాల్లో బెంగళూరు బెస్ట్ సిటీగా నిలిచింది. చెన్నై, పుణే, హైదరాబాద్, ముంబై తర్వాత స్థానాల్లో ఉన్నాయి. చెన్నైకి చెందిన వర్క్‌ప్లేస్ ఇంక్లూజన్ సంస్థ అవతార్ ఈ అంశంపై ఒక స్టడీ నిర్వహించింది. సామాజిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక ఇంక్లూజన్ ద్వారా మహిళలకు మద్దతు, అభివృద్ధికి ఏఏ నగరాలు అనుకూలంగా ఉన్నాయి అన్నది అధ్యయనం చేశారు. దేశంలోని 125 నగరాల్లో సర్వే చేశారు.కాగా, దక్షిణ, పశ్చిమ మెట్రో నగరాలు మహిళలు మెచ్చిన టాప్ లిస్ట్‌లో నిలిచాయి. 53.29 సిటీ ఇంక్లూజన్ స్కోర్ (సీఐఎస్)తో బెంగళూరు టాప్‌లో ఉన్నది. దీనితో పాటు చెన్నై (49.86), పుణే (46.27), హైదరాబాద్ (46.04), ముంబై (44.49) మెట్రో సిటీలు



మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. గురుగ్రామ్, కోల్‌కతా, అహ్మదాబాద్, తిరువనంతపురం, కోయంబత్తూర్ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.మరోవైపు మహిళలకు భద్రత, ఆరోగ్యం, విద్య, జీవన సౌలభ్యం వంటి అంశాల ఆధారంగా సోషల్ ఇంక్లూజన్ స్కోర్ (ఎస్ఐఎస్), ఉద్యోగ అవకాశాలు, కార్పొరేట్ ఇంక్లూజన్ పద్ధతులు, నైపుణ్యం, మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని ట్రాక్ చేసే ఇండస్ట్రియల్ ఇంక్లూజన్ స్కోర్ బలమైన భద్రతా వ్యవస్థలు, ప్రజా సేవలు, విద్య, ఆరోగ్య నచ్చిన అగ్ర నగరంగా చెన్నై నిలిచింది. పారిశ్రామిక పురోగతి, ఉద్యోగం, జీవన సౌలభ్యం, దీర్ఘకాలిక కెరీర్ వృద్ధికి అత్యంత స్థిరమైన నగరాల్లో బెంగళూరు ముందున్నది.మహిళల సామాజిక, పారిశ్రామిక సూచికల్లో సమతుల్యంగా పుణే, హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. స్థిరమైన మహిళా శ్రామిక, శక్తి భాగస్వామ్యానికి బలమైన అవకాశాలను ఈ నగరాలు సూచిస్తున్నాయని ఈ స్టడీ రిపోర్ట్‌లో పేర్కొన్నారు.




# ఐసిసిపై బంగ్లాదేశ్ తీవ్ర ఆరోపణలు

బంగ్లాదేశ్ యువ, క్రీడా వ్యవహారాల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఒక ప్రశ్న లేవనెత్తారు, బహుశా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇప్పటికీ బంగ్లాదేశ్ పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకోలేకపోయిందని అన్నారు. ఐసిసి నుంచి వచ్చిన లేఖను ఉటంకిస్తూ, బంగ్లాదేశ్ తీసుకున్న తీవ్రమైన భద్రతా సమస్యల గురించి తెలుసుకోవడం లేదని ఆసిఫ్ నజ్రుల్ అన్నారు. అంతేకాకుండా, అవమానాన్ని సహించనని కూడా ఆయన అన్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను విడుదల చేసిన తర్వాత, భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. కొంతకాలం తర్వాత, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తమ జట్టు టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని కోరింది. ఆసిఫ్ నజ్రుల్ మాట్లాడుతూ, “ఈ రోజు మాకు అందిన ఐసీసీ లేఖను చదివిన తర్వాత, భారతదేశంలో బంగ్లాదేశ్ క్రికెటర్లకు ఎదురవుతున్న భద్రత ఉండదని, దాన్ని వారు సరిగ్గా అర్థం చేసుకోలేదని మేము అర్థం చేసుకున్నాము. ఇది కేవలం భద్రతా సమస్య మాత్రమే కాదు, ఇక్కడ దేశానికి కూడా అవమానం జరుగుతుంది. అయినప్పటికీ, మేము దీనిని ప్రాథమికంగా భద్రతా సమస్యగా పరిగణిస్తున్నాము.” ఆసిఫ్ నజ్రుల్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో క్రికెట్‌పై అపారమైన క్రేజ్ ఉందని, జట్టు కచ్చితంగా ప్రపంచ కప్ ఆడాలని కోరుకుంటుంది. ఆయన ఇంకా మాట్లాడుతూ, “మేము భారత్‌లో మతపరమైన ఘర్షణ పరిస్థితిని చర్చించకూడదనుకుంటున్నాము, కానీ మన క్రికెటర్ల భద్రత, బంగ్లాదేశ్ గౌరవం గురించి మాట్లాడేటప్పుడు, ఈ ప్రశ్న తలెత్తడం అనివార్యం.” నజ్రుల్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ గురించి కూడా మాట్లాడారు. బీసిసిఐని లక్ష్యంగా చేసుకుని, “భారత క్రికెట్ బోర్డు స్వయంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈ ప్రత్యేక ఆటగాడికి భద్రత కల్పించలేమని, అతన్ని డ్రాప్ చేయమని చెప్పినప్పుడు, భారతదేశంలో ఆడటం మాకు సురక్షితం కాదని ఇది స్పష్టం చేస్తోంది.”

# భారత్‌కు భారీ ఎదురుదెబ్బ

**• తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయం • నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం**




టీ20 వరల్డ్‌కప్ ముంగిట భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. యంగ్ బ్యాటర్ తిలక్ వర్మకు పొట్ట కింది భాగంలో గాయమైంది. దీంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న తిలక్‌కు ఇటీవల పొట్ట కింది భాగంలో నొప్పి వచ్చింది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించారు. డాక్టర్ల సూచన మేరకు అతడికి సర్జరీ చేయించారు. ప్రస్తుతానికి అతడి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉంది.ఈ సర్జరీ కారణంగా తిలక్ వర్మ నాలుగు వారాలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీంతో ఇదే నెలలో న్యూజిలాండ్‌తో జరగాల్సిన టీ20 సిరీస్‌కు అతడు దూరం కానున్నాడు. జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో జరగాల్సిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు తిలక్ ఎంపికైయ్యాడు. కానీ సర్జరీ కావడంతో ఈ సిరీస్‌కు తిలక్ అందుబాటులో ఉండడు. అతని స్థానంలో ఇంకో ప్లేయర్‌ను ప్రకటించాల్సి ఉంది. అయితే తిలక్ లాంటి హిట్టింగ్ బ్యాటర్ వరల్డ్‌కప్‌కు ముందు గాయపడడం భారత్‌కు పెద్ద దెబ్బ! వచ్చే నెల 07న టోర్నమెంట్ ప్రారంభం కానుంది. అప్పటిలోగా అతడు పూర్తిగా కోలుకొని ఫిట్‌గా అవ్వాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అయితే తిలక్ ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వరల్డ్‌కప్‌లో అతడు ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడాన్ని కచ్చితంగా చెప్పలేం! విజయ్ హాజారేలో హైదరాబాద్ జట్టుకు తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ టోర్నీలో తొలి నాలుగు మ్యాచ్‌ల్లో హైదరాబాద్ ఓడడంతో క్వాలిపై యర్స్‌కు అర్హత సాధించలేదు. రీసెంట్‌గా చండీగఢ్, బెంగాల్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో హైదరాబాద్ విజయం సాధించింది. దీంతో ఇప్పటిదాకా ఆరు మ్యాచ్‌ల్లో నాలుగు ఓడి, రెండింట నెగ్గింది.గతేడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ అద్భుతంగా పోరాడాడు. 150 పరుగుల ఛేదనలో 53 బంతుల్లో 69 పరుగులతో రాణించి టీమ్‌ఇండియాను గెలిపించాడు. పాకిస్థాన్‌పై ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో తిలక్ పోరాటం అందర్నీ ఆకట్టుకుంది. అతడి కెరీర్‌లో ఇదే అత్యుత్తమ ఇన్నింగ్స్ అనడంలో ఎలాంటి డౌట్ లేదు. కాగా, 2023లో తిలక్ అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. ఇప్పటిదాకా 40 మ్యాచ్‌ల్లో 49 యావరేజ్‌తో 1182 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్ట్రైక్ రేట్ 143.98గా ఉంది. టీమ్‌ఇండియా వరల్డ్‌కప్ జట్టు : అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజు శాంసన్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి

# మహిళల ప్రీమియర్ లీగ్ 2026కు రంగం సిద్ధం

**• నేటి నుంచే డబ్ల్యూపీఎల్ నాలుగవ సీజన్..**




మహిళల క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఆసియా కప్ విజయం తర్వాత భారత మహిళల జట్టు మీద అంచనాలు పెరగగా, ఈ లీగ్ ద్వారా మరింత మంది యువ క్రీడాకారిణులు వెలుగులోకి రానున్నారు. జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మరియు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. వేదికలు: ఈసారి టోర్నీ రెండు ప్రధాన నగరాల్లో జరగనుంది. మొదటి 11 మ్యాచ్‌లు నవీ ముంబైలోని డి.వై.పాటిల్ స్టేడియంలో, మిగిలిన మ్యాచ్‌లు (ఎలిమినేటర్ మరియు ఫైనల్‌తో సహా) వడోదరలోని బి.సి.ఎ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు సీజన్లలో ఒకసారి విజేతగా నిలిచిన ఆర్సీబీ.. మరో టైటిల్‌పై కన్నేసింది.అరంగేట్ర సీజన్‌తో పాటు గత సీజన్‌లో ఆర్సీబీ పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ క్రమంలోనే నాలుగో సీజన్‌లో ఎలాగైనా టైటిల్ గెలవాలనే కసితో జట్టును ప్రక్షాళన చేసిన ఆర్సీబీకి టోర్నీ ఆరంభానికి ముందే బిగ్ షాక్ తగిలింది. స్టార్ ప్లేయర్ ఎల్లీస్ పెర్రీ గాయంతో ఈ సీజన్‌కు దూరమైంది. ఆమె స్థానాన్ని సాయలీ సత్ఘరే అనే భారత ఆల్‌రౌండర్‌తో ఆర్సీబీ భర్తీ చేసింది. మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-4కు రంగం సిద్ధమైంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ హ్యాట్రిక్ టైటిల్‌పై గురిపెట్టగా ఆ జట్టుకు ఈసారి బెంగళూరు, గుజరాత్‌లనుంచి గట్టి పోటీ ఎదురు కానుంది. ఆడిన మూడు సీజన్‌లలో రెండుసార్లు సునాయాసంగా టైటిల్ చేజిక్కించుకున్న ముంబయికి 2024లో తొలిసారి స్మృతి మంధాన సారథ్యంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) చెక్ పెట్టింది. దీంతో ఆ జట్టు తొలిసారి టైటిల్‌ను సాధించింది.గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా 5జట్ల మధ్య డబ్ల్యుపిఎల్ సంగ్రామం జరగనుండగా.. టోర్నీలో మొత్తం 22మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈసారి నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడి యంలో మాత్రమే డబ్ల్యుపిఎల్ లీగ్ జరుగుతుంది.

# 4- 1 తేడాతో యాషెస్ ఆసీస్ కైవసం

**చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం**

**5 వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ పై విక్టరీ**



యాషెస్ చివరి టెస్టులోనూ ఆస్ట్రేలియా విజయం సాధించింది. సిడ్నీ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. 160 పరుగులు స్వల్ప ఛేదనలో ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. మార్నస్ లబుషేన్ (37), జేక్ వెదరాల్డ్ (34) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3, విల్ జాక్స్ 1 వికెట్ దక్కించుకున్నారు. దీంతో ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో దక్కించుకుంది. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరుతో ఐదో రోజు బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జాకబ్ బెతెల్ (154 పరుగులు) భారీ సెంచరీతో ఆకట్టుకున్నాడు. హ్యారీ బ్రూక్ (42), బెన్ డకెట్ (42) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, వెబ్‌స్టర్ చెరో 3, బొలాండ్ 2, నెసర్ 1 వికెట్ తీశాడు. దీంతో ఆస్ట్రేలియా ముందు 160 పరుగుల స్వల్ప లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యాన్ని ఆసీస్ 5 వికెట్లు కోల్పోయి 31.2 ఓవర్లలో ఛేదించింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (16) విన్నింగ్ షాట్ బాదాడు. కామెరూన్ గ్రీన్ 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. “మా జట్టు ప్రదర్శన అద్భుతం. అందరూ సమష్టిగా రాణించారు. ముఖ్యంగా స్టార్క్, హెడ్, క్యారీలు ఈ సిరీస్‌లో నిలిచిపోయే ప్రదర్శన చేశారు” అని ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ అన్నాడు. ఇక “మేము ఇంతకంటే బాగా ఆడాల్సింది. కానీ ఆస్ట్రేలియా ఐదు టెస్టుల్లోనూ అద్భుతంగా ఆడింది” అని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రత్యర్థిని కొనియాడాడు. కాగా, ఈ సిరీస్‌లో పాట్ కమిన్స్ గైర్హాజరీలో స్మిత్ 4 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.ఈ సిరీస్‌లో ఆసీస్ ప్లేయర్లు రికార్డులు సృష్టించారు. పేసర్ మిచెల్ స్టార్క్ ఈ సిరీస్‌లో 19.9 సగటుతో ఏకంగా 31 వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికైయ్యాడు. అటు బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ మూడు భారీ సెంచరీలతో రెచ్చిపోయాడు. సిరీస్‌లో ఏకంగా 629 పరుగులు సాధించాడు. వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ కూడా 28 డిస్మిసల్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరి రోజు ఆటలో థర్డ్ అంపైర్ నిర్ణయం కాంట్రవర్సీ అయ్యింది. ఆసీస్ బ్యాటర్ జేక్ వెదరాల్డ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు బంతి బ్యాట్‌కు తాకినట్లు అనిపించింది. ఇంగ్లాండ్ అప్పీల్ చేయగా అంపైర్ నాటౌట్ ఇచ్చారు. డీఆర్ఎస్‌లో స్నికో మీటర్‌లో చిన్న కదలిక కనిపించింది. అయినా థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించడంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు షాక్ అయ్యారు. కెప్టెన్ స్టోక్స్ అంపైర్లతో వాగ్వాదానికి దిగినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌తో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగిసింది. అతడికి ఇదే చివరి టెస్టు కావడంతో మైదానంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు వచ్చిన ఖవాజాకు ఇంగ్లాండ్ ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ హానర్' ఇచ్చి గౌరవించారు. అభిమానులు చప్పట్లతో స్టేడియాన్ని హోరెత్తించారు. ఖవాజా తన చివరి ఇన్నింగ్స్‌లో 4 పరుగులు చేసి ఔటయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తూ మైదానంలో రాసిన “థంక్యూ ఉజీ” సందేశం వద్ద మోకాళ్లపై కూర్చుని పిచ్‌ను ముద్దాడాడు. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌కు క్రికెట్ అభిమానులు పోటెత్తారు. ఐదు రోజుల్లో కలిపి మొత్తం 2,11,032 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. సిడ్నీ మైదానంలో అత్యధిక మంది హాజరైన టెస్టుగా ఈ మ్యాచ్ రికార్డు సృష్టించింది.

# సర్ఫరాజ్ ఖాన్ మెరుపులు వృథ..




విజయ్ హాజారే ట్రోఫీ 2025-26లో పెను సంచలనం నమోదైంది. దేశవాళీ క్రికెట్ రారాజుగా వెలుగొందుతున్న ముంబై జట్టుకు పంజాబ్ షాకిచ్చింది. గెలుపు ముంగిట బోల్తా పడ్డ ముంబై, కేవలం 1 పరుగు తేడాతో అనూహ్య ఓటమిని మూటగట్టుకుంది. శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నా కూడా..అఖరి నిమిషంలో పంజాబ్ బౌలర్లు చూపించిన తెగువకు ముంబై బ్యాటర్లు చేతులెత్తేశారు. జైపూర్‌లోని జైపురియా విద్యాలయ గ్రౌండ్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ముంబై బౌలర్ల ధాటికి పంజాబ్ బ్యాటర్లు తడబడ్డారు. రమణ్‌దీప్ సింగ్ (72), అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (57) మాత్రమే పోరాడటంతో పంజాబ్ 45.1 ఓవర్లలో 216 పరుగులకే ఆలౌట్ అయింది. ముంబై బౌలర్లలో ముషీర్ ఖాన్ 3 వికెట్లతో రాణించగా, శివం దూబే, శశాంక్ అట్టార్డే తలా రెండు వికెట్లు తీశారు. 217 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబైకి శుభారంభం దక్కింది. ముషీర్ ఖాన్, అంగ్‌క్రిష్ రఘువంశీ మొదటి వికెట్‌కు 57 పరుగులు జోడించారు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సర్ఫరాజ్ ఖాన్ కేవలం 20 బంతుల్లో 62 పరుగులు చేసి పంజాబ్‌ను భయపెట్టాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా 45 పరుగులతో రాణించడంతో ముంబై విజయం ఖాయమని అందరూ భావించారు. ఒక దశలో ముంబై 4 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. అంటే చేతిలో 6 వికెట్లు ఉన్నాయి.. చేయాల్సింది కేవలం 25 పరుగులు మాత్రమే! గెలుపు ముంగిట ఉన్న ముంబైకి పంజాబ్ బౌలర్లు నరకం చూపించారు. గుర్నూర్ బ్రార్, మయాంక్ మార్కండే నిప్పులు చెరిగే బంతులతో విరుచుకుపడ్డారు. 191 పరుగుల వద్ద ఐదో వికెట్ పడగా, అక్కడి నుంచి ముంబై స్కోరు బోర్డు కదలడం కష్టమైంది. ముంబై మిగిలిన 6 వికెట్లను కేవలం 24 పరుగుల వ్యవధిలోనే కోల్పోయింది. అఖరి బ్యాటర్లు కనీసం ఒక్క పరుగు తీసి మ్యాచ్‌ను డ్రా చేయలేకపోయారు. దీంతో 215 పరుగుల వద్ద ముంబై ఆలౌట్ అయి, కేవలం ఒకే ఒక్క పరుగుతో ఓటమిని చవిచూసింది. పంజాబ్ విజయంలో గుర్నూర్ బ్రార్(4 వికెట్లు), మయాంక్ మార్కండే(4 వికెట్లు) కీలక పాత్ర పోషించారు. మ్యాచ్ చేజారిపోతుందనుకున్న దశలో వీరు చూపించిన పోరాట పటిమ పంజాబ్‌కు అద్భుత విజయాన్ని అందించింది. హర్‌ప్రీత్ బ్రార్, హర్నూర్ సింగ్‌లు తలా ఒక వికెట్ తీసుకున్నారు. బలమైన ముంబై లైనప్‌ను ఇంత తక్కువ స్కోరు వద్ద కట్టడి చేయడం విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలోనే ఒక గొప్ప మలుపుగా నిలిచిపోతుంది.



## ‘టాక్సిక్‘ టీజర్‌లో స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా అదుర్స్!

‘కేజీఎఫ్’ చిత్రాలతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ రాకింగ్ స్టార్ యష్.. తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక ఇచ్చారు. దాదాపు నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆయన నటిస్తున్న పాన్-వరల్డ్ మూవీ ‘టాక్సిక్’ టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ‘పెద్దల కోసం ఒక డార్క్ ఫెయిరీ టేల్’ అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ టీజర్ ఆద్యంతం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. రాయ అనే పాత్రలోని శ్రీ-శ్రీలో పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, నోట్లో సిగార్‌తో యశ్ మునుపెన్నడూ చూడని క్రూరమైన, స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించారు. శ్మశానవాటిక నేపథ్యంలో కారుతో ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు, చేతిలో గన్‌తో ఆయన చేసే విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. టీజర్ చివర్లో యశ్ చెప్పే “డాడీ ఈజ్ హోమ్” అనే డైలాగ్ అభిమానులతో ఈలలు వేయించడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ఈ భారీ ప్రాజెక్టులో యష్ సరసన నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 19న తెలుగు, కన్నడ, హిందీ, తమిళం, మలయాళంతో పాటు ఇంగ్లీష్ భాషల్లోనూ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

## ఫిట్‌నెస్ అంటే సన్నగా అయిపోవడం కాదు

### : మహిళలకు బిపాషా బసు మెసేజ్



బాలీవుడ్ బ్యూటీ బిపాషా బసు నిన్న తన 47వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక విలువైన మెసేజ్ ఇచ్చారు. ఫిట్‌నెస్ అంటే కేవలం డైటింగ్ చేసి సన్నగా అయిపోవడం కాదని, శరీరం లోపలి నుంచి ఎంత బలంగా ఉందనేదే నిజమైన ఫిట్‌నెస్ అని ఆమె స్పష్టం చేశారు. మన దేశంలో జిమ్ కల్చర్ పెద్దగా లేని రోజుల్లోనే బిపాషా ఫంక్షనల్ ఫిట్‌నెస్ గురించి అందరికీ తెలిసేలా చేశారు. ముఖ్యంగా బరువులు ఎత్తడం (వెయిట్ ట్రెయినింగ్) కేవలం మగవారికి మాత్రమే కాదు, మహిళలకు కూడా చాలా అవసరమని ఆమె గట్టిగా చెబుతున్నారు.

చాలా మంది మహిళలు వెయిట్ ట్రెయినింగ్ చేస్తే మగవారిలా కండలు వచ్చేస్తాయని భయపడతారు. కానీ అది పూర్తి అపోహ అని నిపుణులు చెబుతున్నారు. ఆడవారిలో కండరాలు పెరగడానికి కారణమయ్యే హార్మోన్లు తక్కువగా ఉంటాయి కాబట్టి, బరువులు ఎత్తడం వల్ల శరీరం లావుగా మారదు. బదులుగా అనవసరమైన కొవ్వు కరిగి బాడీ మంచి షేప్‌లోకి వస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనత, వెన్నునొప్పి, ఇంకా ఇతర సమస్యల నుంచి బయటపడాలంటే మహిళలకు వెయిట్ ట్రెయినింగ్ చాలా ముఖ్యం.

## అలాంటి ఇన్ సెక్యూర్ ఫీలింగ్స్ ఏం లేవు!




సాక్షి వైద్య

ఒకే హీరోతో ఇద్దరు భామలు నటిస్తోన్న క్రమంలో పోటీ సహజంగా కనిపిస్తుంది. ఎవరు బాగా నటించారు? ఎవరికి హీరోతో కాంబినేషన్ సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయి? ఎవరి పాత్ర ఎక్కువగా హైలైట్ అవుతుంది? ఏవరికి గుర్తింపు ఎక్కువగా వస్తుంది? అనే డిస్కషన్ సహజంగా జరుగుతుంది. త్రిష..అనుష్క సైతం ఈ విషయంలో పోటీ పడ్డవారే. తల అజిత్ హీరోగా నటించిన -ఎంతవాడుగానీ- సినిమాలో త్రిష, అనుష్క హీరోయిన్లుగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ సమయంలో? ఆ భామలిద్దరి మధ్య నువ్వా? నేనా? అన్న రేంజ్ లో మాటల యుద్ధమే జరిగింది.అజిత్ తో కాంబినేషన్ సన్నివేశాల విషయంలో తలెత్తిన వివాదం ఇప్పటికీ కొనసాగుతుంది. తారసపడితే ఇద్దరు ఇప్పటికీ మాట్లాడుకోరు. ఓ స్టార్ హీరోతో ఇద్దరు పేరున్న భామలు సమాన పాత్రలు పోషిస్తే ఈ రకమైన వివాదాలు తెరపైకి వస్తుంటాయి. ఇంకొంత మంది ఇన్ సెక్యూర్ గానూ ఫీలవుతుంటారు. తాజాగా ఇదే ప్రశ్న సాక్షి వైద్య ముందుకెళ్లింది. యంగ్ హీరో శర్వానంద్ హీరోగా -నారీ నారీ నడుమ మురారీ- సినిమా లో సయుక్తామీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ క్రమంలో సాక్షి ముందు ఆ క్వశ్చన్ రెయిజ్ అయింది.దీనికి సాక్షి చక్కటి సమాధానం ఇచ్చింది. సినిమాలో తనతో పాటు మరో నాయిక ఉందనే అభద్రతా భావం గానీ, తెరపై ఎవరు ఎక్కువ సమయం కనిపిస్తారు? హీరో సరసన ఎవరి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది? ఇలాంటి భయా లేవి తనకు లేవంది. ఇలాంటి వాటిని ఎంత మాత్రం బుర్రలోకి రానివ్వనంది. సంయుక్తా మీనన్ సహా మిగతా నటీనటులతో కలిసి ఎంతో సరదాగా పని చేసానంది. -ఆ అనుభవాలు మాత్రమే గుర్తుంచుకుంటాను. సినిమాలో ఒకరు ఎక్కువ? మరొకరు తక్కువ? అన్న ఆలోచన ఇంత వరకూ ఎప్పుడూ రాలేదంది.అలా కూడా ఆలోచిస్తారా? అన్న ఆలోచన కూడా తనలో ఎప్పుడూ కలగలేదంది. తాను ఏ విషయాన్ని అయినా పాజిటివ్ గా తీసుకుంటానని..తలకెక్కించుకుని వాటి గురించి ఎక్కువగా ఆలోచించే అలవాటు చిన్న నాటి నుంచి లేదంది. అలాగే దర్శకులపై రకరకాల ఒత్తిళ్లు ఉంటాయి. కానీ ఈ సినిమా దర్శకుడు రామ్ అబ్బరాజ్ మాత్రం ఎప్పుడూ నవ్వుతూనే కనిపించేవారంది. దీంతో తమ పని కూడా ఎంతో సులభంగా పూర్తయిందని తెలిపింది.

## నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్ మూవీ


### ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ




మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. 'బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్‌లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

## మెగా ‘హుక్ స్టెప్’తో పెరిగిన హైప్..

### కొత్త పాటతో దుమ్మురేపిన చిరంజీవి




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్‌ల అరుదైన కలయికలో వస్తున్న ‘మన శంకర వర ప్రసాద్ గారు’ చిత్రం సంక్రాంతి రేసులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా విడుదలైన ‘అల్టిమేట్ మెగా స్వాగ్ హుక్ స్టెప్ సాంగ్ ఈ హైప్‌ను మరింత పెంచింది. ఈ పాటలో మెగాస్టార్ తనదైన స్టైల్, స్వాగ్‌తో అదరగొట్టడంతో సినిమాపై ఆసక్తి తారాస్థాయికి చేరింది.తాజాగా విడుదలైన ఈ పాటలో చిరంజీవి స్టైలిష్ లుక్, ప్రత్యేకమైన కాస్ట్యూమ్స్‌తో కనిపించారు. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, ఆయన ప్రదర్శించిన ఎనర్జీకి అభిమానులు ఫిదా అవుతున్నారు. సింపుల్‌గా, ట్రెండీగా ఉన్న హుక్ స్టెప్‌కు థియేటర్లలో అదిరిపోయే రెస్పాన్స్ ఖాయమని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. బాబా సెహగల్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఒక నాస్టాల్జిక్ ఫీల్‌ను అందిస్తోందని సంగీత ప్రియులు ప్రశంసిస్తున్నారు.ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ దాదాపు 45 నిమిషాల నిడివి ఉన్న కీలక పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. చిరంజీవికి వీరాభిమాని అయిన దర్శకుడు అనిల్ రావిపూడి, ప్రతి సన్నివేశంలోనూ మెగా బాస్‌కు అదిరిపోయే ఎలివేషన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఽ

## ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.